ఆంధ్రా సేఫ్ కంపెనీ
రిజి. విజయవాడ-1
బ్రాంచీలు
ఏలూరు రోడ్ విజయవాడ-2
మెయిన్ రోడ్ * చీరాల.
ఇనుప పెట్టెలు, ఉక్కు బీరువాలు, ఆఫీసు ఫర్నిచరు, మొదలగునవి... అనేక సంవత్సరములఅనుభవంతో తయారు చేసి ఇవ్వబడును.
నేడే సంప్రదించండి!

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 10

శుక్రవారం 10-4-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

కె. వీరోర్ గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

తూర్పు బెంగాల్ లో పాక్ ఘోరకృత్యాలు: షేక్ అబ్దుల్లా ఖండన

సహృదయులందరికీ దిగ్భ్రాంతి కల్గిస్తున్నవని విలేఖరుల గోష్ఠిలో విమర్శ

కాశ్మీర్ సమస్య పైఇప్పుడేమీ చెప్పలేనని ప్రకటన

నెహ్రూను ముందు చూశాకే భుట్టోనుకలిసే విషయం ఆలోచన

జమ్మూ, ఏప్రిల్ 9 :

తూర్పుపాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకులపై జరుగుతున్న అత్యాచారాలను షేక్ అబ్దుల్లా నేడు ఖండించారు. ఈ అత్యాచారాలు భారతీయులకు, పాకిస్తానీలకుకూడా దిగ్భ్రాంతిని, విభ్రాంతిని కల్గించాయని కూడా విలేఖరుల గోష్ఠిలో ఆయన ఉద్ఘాటించారు.

తూర్పు పాకిస్తాన్‌లో వర్యటించడానికి సిద్ధంగావున్నట్లు శ్రీ నెహ్రూకు వ్రాసిన ప్రత్యుత్తరంలో తాను సూచించివుండలేదని ఆయన చెప్పారు. శ్రీ నెహ్రూతో మంతనాలుజరిపే సందర్భంలో తాను శ్రీ భుట్టోను కలుసుకునేవిషయం ప్రస్తావనకు రావచ్చునని కూడా షేక్ అబ్దుల్లా అన్నారు.

షేక్ అబ్దుల్లా నేడు ఇచ్చిన పత్రికా విలేఖరులతో గోష్ఠి జరిపారు. వారి ప్రశ్నలకు సమాధానం ఇస్తూ కాశ్మీర్ సమస్య విషయంలో తన విధానం ఇది అనీ 'ఇప్పుడు ఇక్కడ' చెప్పలేనన్నారు.

నేను 11 సంవత్సరాలు జైలులోవుండి బయటికివచ్చాను. అందువల్ల ఈ విషయంలో ఒంటరిగా వుండటం నాకు ఇష్టంలేదు. మూతపడిన మనస్సుతో జైలులోంచి బైటికి రావడంగూడా నాకు ఇష్టంలేదు" అన్నారు.

కాశ్మీర్ వ్యవహారాన్నిగురించి తన మిత్రులతో చర్చించదలచుకున్నానని, వారుచెప్పింది విని, ఆ చెప్పినదానిని పరిశీలించ దలచుకున్నానని, ఏమైనా తనమిత్రులను కలుసుకొని మాట్లాడేదాకా ఈ వ్యవహారంలో తనవైఖరి ఏమిటో తేల్చుకోడం వదదని శ్రీ అబ్దుల్లా చెప్పారు.

కాశ్మీర్‌లో జనవాక్యం జరిపించడంవల్ల కొత్త సమస్యలు ఏర్పడగలవనుకునే పక్షంలో ఈ సమస్యను ప్రజాస్వామికమైన పద్ధతులలో పరిష్కరించడంకోసం ఇతరమైన మార్గాలకు అనుసరించడం మంచిదని, ఆ ఇతర మార్గాలను అన్వేషించాలని ఆయన అన్నారు.

జమ్ము కాశ్మీర్‌లు (పాకిస్తాన్ ఆక్రమణలో వున్న భాగాలతోసహా) అనిభాజ్యములా అని ఒక విదేశీ విలేఖరి అడగ్గా "కాశ్మీర్‌కోసం జమ్ము ప్రజల యోగక్షేమాలనుగాని, జమ్ము కోసం కాశ్మీర్ ప్రజల యోగక్షేమాలనుగాని బలిపెట్టడం నాకుఅభిమతంకాదు" అని శ్రీ అబ్దుల్లా సమాధానం ఇచ్చారు.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టోను కలుసుకుంటారా? అని ఇంకో విలేఖరి ప్రశ్నించాడు.

"చేచి, నిరీక్షించి చూద్దాము. శ్రీ నెహ్రూను నేను కలుసుకున్నప్పుడు ఈ విషయం రావచ్చు"నని శ్రీ అబ్దుల్లా సమాధానం ఇచ్చారు.

తూర్పు పాకిస్తాన్ పర్యటనచేస్తానని తాను శ్రీ నెహ్రూకు వ్రాసినట్లు ప్రచారం లోకివచ్చిన వార్తలను ఆయన ఖండించారు.

"శ్రీ నెహ్రూ ఉత్తరం నాకు ఆశ్చర్యం కల్గించింది. ఆయన ఏప్రిల్ 2 న వ్రాశారు. నాకు ఏప్రిల్ 7 అందింది. అందువల్ల నేను వెంటనే ఢిల్లీకి వెళ్లలేక పోతున్నాను. శ్రీ నగర్‌వస్తానని అంతకుముందే మాట ఇచ్చాను" అన్నారు.

భారత పాకిస్తాన్‌లమధ్య తగాదాకు కాశ్మీర్ ప్రధానకారణంగా వుంది. ఈ రెండు రాజ్యాల మధ్య సమస్యలను పరిష్కరించుకోడానికి రెండుమార్గాలు వున్నాయి. ఒకటి ఆయుధ బలంద్వారా; రెండోది మంతనాల ద్వారా ఒప్పందం కుదుర్చుకొని పరిష్కరించుకోవడం అయితే కాశ్మీర్ ప్రజలు కాశ్మీర్ సమస్య ఆయుధబలం ద్వారా పరిష్కారం అయ్యేవుడ్డిని వ్యతిరేకిస్తున్నారు అన్నారు.

కాశ్మీర్‌లో జనవాక్యం వ్యవహారాన్ని గురించిన ప్రశ్నలకు సమాధానంఇస్తూ శ్రీ అబ్దుల్లా ఇట్లా అన్నారు: జనవాక్యంవల్ల ఏవో ఇతర సమస్యలు ఏర్పడగలవని ఏ వ్యక్తి అయినా అనుకుంటే, అప్పుడు ఈ తగాదాను ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారం పరిష్కరించేందుకు ఇతర పద్ధతులనుగూర్చి అన్వేషించవచ్చు. కోర్టువివారణ జరుగుతున్న సందర్భంలో ఈ విషయంపై నా వైఖరి ఏమిటో చాలాసార్లు స్పష్టం చేసివున్నాను. ఆశ్మీర్ ప్రజలకు దీనినిగూర్చి వాగ్దానం ఇవ్వడం జరిగింది. కాశ్మీర్ భవిష్యత్తు ఏమిటో తేల్చవలసినవారు కాశ్మీర్ ప్రజలు. ఇది "ఆజాద్" కాశ్మీర్‌లో వున్న పజలతో సహా 4½ మిలియన్‌ల కాశ్మీరీలకు ముఖ్యంగా సంబంధించిన వ్యవహారం తాము ఎదుర్కొంటున్న ఈ అస్థిరపరిస్థితి అంతం అయిపోవాలని కాశ్మీర్ ప్రజలు కోరుకుంటున్నారు.

"ప్రజల అభిప్రాయం ఏమిటో తెలుసుకోడానికి జనవాక్యం అన్నది ఒక పద్ధతి. 1948 లో భారత పాకిస్తాన్‌లు ఈ తగాదాను పరిష్కరించుకోడానికిగాను కొన్ని పద్ధతులపై అంగీకారం కుదుర్చుకున్నాయి. చాలకాలం గడిచింది కాబట్టి భద్రతామండలి తీర్మానాలు వనికిమాలినవై పోయాయని భారతదేశం అంటున్నది. ప్రధానమైన సమస్య ఏదీవనికిమాలింది కావడం జరగదని పాకిస్తాన్ అంటున్నది.

"ఈ తగాదా అంతటిలోకి నేను ఇప్పుడు పోనవసరంలేదు.

"కాగా ఈ సమస్యా పరిష్కారానికి రెండు మార్గాలు వున్నాయి.

(1) బలప్రయోగం; (2) మంతనాల ద్వారా ఒప్పందం. బలప్రయోగ పద్ధతిని పరిష్కారం కాశ్మీర్ ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. రెండోమార్గం ఉచితంగా వారికి తోస్తున్నది. ఆ మార్గంలో ఇచ్చిపుచ్చుకోడాలు వుంటాయి. మంతనాలలో ఎవరికి అపజయం కల్గదు. ఇందులో ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరిమాట ఏమిటో అర్థం చేసుకోవాలి. అవతలివారి వాదాన్ని ఇవతలివారు, ఇవతలివారి వాదాన్ని అవతలివారు పరస్పరం తోసి వేసుకొని లాభం లేదు.

'భారత పాకిస్తాన్‌లమధ్య సంబంధాలలో, ఆ రెండు దేశాల రాజకీయాలలో కాశ్మీర్ పుట్టుకురుపై పోయింది.

కాశ్మీరు ఫ్రంటు కార్యదర్శి హర్షం

హైదరాబాద్, ఏప్రిల్ 9: హైదరాబాద్‌లోని కాశ్మీరు ఫ్రంటు కార్యదర్శి శ్రీయం, యం. వాసీం షేక్ అబ్దుల్లాను, సాదిక్ ప్రభుత్వము వదలినందుకు అభినందిస్తూ ఒక ప్రకటన చేశారు. షేక్ తన శక్తియుక్తులన్నింటిని కాశ్మీర్ విలీనీకరణను సంపూర్ణము చేయడానికి, మత సామరస్య సాధనకు వినియోగిస్తారని భావిస్తున్నామని శ్రీ వాసీం అన్నారు.



ఈనెల 8-వ తేదీ ఉదయం విడుదలైన షేక్ అబ్దుల్లా, ముందురోజు ఉదయం ప్రత్యేక జైలులో తమ సహచరులతో వున్నప్పటి చిత్రం. (ఎడమనుంచి కుడికి): ఖ్వాజా ఆలీ షా, సూఫీ ఎస్. ఎం. అక్బర్, షేక్ అబ్దుల్లా, అఫ్జల్ బేగ్.

'ఏడెన్ లోని బ్రిటిష్ సైనికస్థావరంపోవాలి'

సమితి కార్యస్థానం (న్యూయార్క్), ఏప్రిల్ 8: ఏడెన్‌లో బ్రిటన్ సైనిక స్థావరంవుండటం ఆశాంతంలో శాంతికి భంగకరంగా వున్నది కనుక ఆ స్థావరాన్ని శీఘ్రమే తొలగించాలని సమితి సర్వప్రతినిధిసభ తాలూకు వలస విధాన ప్రత్యేక సంఘ సమావేశంలో ప్రతిపాదించబడింది.

ఈ ప్రతిపాదన చేసిన దేశాలు: కాంబోడియా, భారత్, ఇరాక్, మాలి, సిరియా, టాంగన్యికా, టునీసియా, యుగోస్లావియా.

ఈ ప్రతిపాదనను ఈ సంఘం శుక్రవారం చివరలో ఆంగీకరించవచ్చు నని కొంటున్నారు,

ఇది ఇట్లా ఉండగా, భద్రతా మండలి సమావేశంలో నిన్న యెమెన్ ప్రతినిధి బ్రిటన్ తమ దేశంపై 'దురాక్రమణ' రోజూ జరుగుతూనే వున్నదని ఆరోపించారు. గత 125 సంవత్సరాలలో బ్రిటన్ క్రమక్రమంగా 112 చదరపు మైళ్ళ ప్రాంతాన్ని ఆక్రమించింది ఈ దురాక్రమణ రోజూ జరుగుతూనే ఉన్నది ఈ వాదు బ్రిటన్ చేస్తున్నది దక్షిణ అరేబియా సమస్యా అనే 'ముసుగు' ను వేసుకొని వ్యవహారించటం మాత్రమే. ఆక్రమిత ప్రాంతంలో పరిస్థితిని పరిశీలించేందుకు సమితి ఒక సంఘాన్ని పంపుతుందని ఆశిస్తున్నాము. అని ఆ దేశపు ప్రతినిధి యాహ్యా బెఘెస్ అన్నారు.అంతకు ముందు బ్రిటన్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ మాట్లాడుతూ యెమెన్ దక్షిణ అరేబియాసమాఖ్య మధ్య సంబంధాలు దిగివారనడానికి బాధ్యతను బాధ్య అరబ్బు రిపబ్లిక్కు కూడా పంచుకోవాలి అని అన్నారు.

లైసెన్సుఉత్తర్వుకు అసమ్మతి

మద్రాస్, ఏప్రిల్ 9: ఆహారధాన్యంరకం లైసెన్సు పుత్తర్వుకు అసమ్మతిగా మద్రాస్ రాష్ట్ర ఆహారధాన్యవర్తకసంఘం దేశాన్నంతా సారం నేడు నగరములో అనేక బిరువ్యం దుకాణాలను మూసివేశారు. ఇందువలన గృహస్థులు కొంచెం ఇబ్బందిపడవలసివచ్చింది.

హైదరాబాదు స్టేట్ బ్యాంకు

రాయచూర్ శాఖ కాషియర్ల అరెస్టు

రాయ్‌చూర్, ఏప్రిల్ 8: స్థానిక హైదరాబాద్ స్టేట్‌బ్యాంకు కాషియరును, అసిస్టెంటు కాషియరును నర్దార్ బజార్ పోలీసులు నేడు అరెస్టు చేశారు. రాయ్‌చూర్ పోస్టుమాస్టరు దాఖలుచేసిన ఫిర్యాదుకు పురస్కరించుకొని ఈ అరెస్టులు జరిగాయి.

ఏప్రిల్ 2 న, పోస్టుమన్ నరసప్ప బ్యాంకులో రు 8 వేలు యిచ్చాడు; అయితే కాషియరు, ఆనోట్లను లెక్కపెట్టి ఒక వెయ్యి గూడాపాయలు తక్కువగా ఉన్నవని చెప్పాడు.

తరువాత రాయచూర్ పోస్టుమాస్టరు పోలీసులకు ఫిర్యాదు దాఖలుచేశారు. పోలీసులు భారత శిక్షాస్మృతిలోని 380 వ సెక్షన్ క్రింద కేసు నమోదుచేశారు.

నిందితులను యిద రినీ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు ముందు హాజరువరచగా ఆయన వానిని పోలీసు సర్వాధికారంలో ఉంచవలసినదిగా ఉత్తరవుచేశారు.

స్కూలు ప్రమాదం

పూర్తి విచారణకు రాజాజీ విజ్ఞప్తి

మధురై, ఏప్రిల్ 9: మధురలో జరిగిన పాఠశాల ప్రమాదాన్నిగూర్చి పూర్తి విచారణ జరుగుతుందని తాను ఆశిస్తున్నానని, ఇందులో ఎవరికైనా శిక్షించవలసివస్తే, ఆరమరికలు లేకుండా శిక్షించాలని శ్రీ రాజగోపాలాచారి నేడు ఇచ్చట అన్నారు.

నిర్వ వ్యాపారం అయిపోయింది రాబట్ట అసినీతి ప్రబలడానికి అవకాశం వున్నదనికూడా ఆయన అన్నారు.

అరుప్పుకోట్టై నియోజకవర్గంలో ప్రచారం తీసే నిమిత్తం పోతూ శ్రీ రాజాజీ ఇక్కడకు వచ్చారు.

వివాహ సమస్యపై చైనా సైన్యంలో తీవ్ర అసంతృప్తి

సైనికకుటుంబాల వ్యవహార పరిష్కారంలో పెకింగ్ ప్రభుత్వం పిల్లి మొగ్గలు

బెర్లిన్, ఏప్రిల్ 9:

చైనా సైన్యంలో అసంతృప్తి అధికం అవుతున్నట్లు ఇక్కడకు అనేకవర్గాలద్వారా చేరుతున్న వార్తలవల్ల తెలుస్తున్నది. సైన్యంలో పనిచేసేవారు పెళ్ళిళ్లు చేసుకోరాదని ప్రభుత్వం శాసించడంతో మొదట, ఆతర్వాత పెళ్ళిళ్ళు చేసుకోవచ్చునని అన్నతర్వాత రెండోసారి- ఈ సైన్యంలో రెండురకాల అసంతృప్తి ప్రబలి, వారిలో నైతికమైన పతనం సంభవించినట్లు ఈ వార్తలవల్ల తెలియవస్తున్నది.

సైన్యంలో పనిచేస్తున్నవారు తమ మీద ఆధారపడుతూ, వేరే నివసిస్తున్న బంధువర్గం అవస్థలనుగూర్చి సణుగు ప్రారంభించిన కారణంచేత చైనాప్రభుత్వం ముందు సైన్యంలో పనిచేసేవారు పెళ్ళిళ్ళు చేసుకోరాదని శాసించింది. కాని ఈ వివాహ నిషేధంవల్ల ఘోరమైన పరిణామాలు సంభవించాయి. సైన్యంలో నీతిభ్రష్టం అయిపోయింది. అనేక దూరాబారాలు, గొలుసు బయలుదేరాయి. అప్రతిష్ట అధికమైపోయింది. సైనికులు స్త్రీలకోసం సమిష్టి వ్యవసాయ క్షేత్రాలమీద దాడులు మొదలుపెట్టారు. ఆడవారిని చెరచడం మొదలు పెట్టారు. కొన్ని సందర్భాలలో దుకాణాలలో పనిచేస్తున్న స్త్రీలను వీరు పాడుచేశారు. బడికిపోతున్న ఆడపిల్లలను [illegible] నీళ్లతో [illegible] బలగ్నుటకి "వివాహ నిషేధం" తొలగించబడింది. కమ్యూనిస్టు పద్ధతిలో వివాహాలు ప్రోత్సహించబడినాయి. పెళ్లి బ్యూరోలు నెలకొల్పబడినాయి. ఇది చాలా దూరం పోయింది. టిబెట్టు, సింకియాంగ్‌లవంటి మారుమూల ప్రాంతాలలో పని చేస్తున్న సైనికులకోసం పెళ్లికూతుళ్ల సేకరణ ప్రారంభం చేయబడింది. దీనితో ఇంకో సమస్య వచ్చిపడింది. ముసలి సైనికులు, వయసు మళ్లిన సైనికులు, కొత్త పిల్లలను చూచి, పాత భార్యలను వదిలి పెట్టడం, వారికి విడాకులు ఇవ్వడం మొదలు పెట్టారు. కొత్తపిల్లలను పెళ్లి చేసుకోవడం మొదలు పెట్టారు. ఇట్లా విడాకులు ఇవ్వబడిన మాజీ భార్యలు సైనికుల శిబిరాలపై "దాడులు"చేసి తమ భర్తలను తిరిగి ఇవ్వమని" అల్లర్లు ప్రారంభం చేశారు. అప్పుడు ప్రభుత్వం పార్టీ కార్యకర్తలనువంపి వారిని సముదాయించడానికి ప్రయత్నం చేసింది. సోషలిజంకోసం పూరుకుండమని చెప్పించింది.

ఈలోగా కొత్త భార్యలు సంతానవతులవుతూ వచ్చారు. కొన్ని బ్యారక్కులు పురిటి ఇళ్లు అయిపోయినాయి. దేశంలో ఏటికి "పాప ఉత్పత్తి మందిరాలు" అన్న పేరు వచ్చింది.

దీనివల్ల ప్రభుత్వం ఇంకో కొత్త ఉత్పత్తిని జారీ చేసింది. సైనికులు భార్యలతో, కుటుంబాలతో బిశిరాలలో వుండకూడదు, సైనికుల బారక్కులలో బాపురాలు తగవు అని ప్రభుత్వం శాసించింది. వారాంతాలలో మాత్రమే సైనికులు భార్యలతో, బిడ్డలతో గడవగల ఏర్పాట్లు చేయబడినాయి.

దీనితో సైన్యంలో కొత్త అసంతృప్తి బయలుదేరింది. భార్యలను గ్రామాలకువంపి, సైనికులు "అవివాహ సైనికులు" కాగల్గుతున్నారన్న ప్రచారంవల్లగూడా వారిలో ఈ అసంతృప్తి తొలగలేదు.

అప్పుడు ప్రభుత్వం సైనికుల కుటుంబాల పట్ల పక్షపాతంతో వ్యవహరించడం మొదలు పెట్టింది. వారికి స్పెషల్ రేషన్‌లు, ఇతర సౌకర్యాలు, మామూలు జనుకన్నా అధికంగా కల్పించింది. వ్యవసాయ కార్యక్రమాలలో గూడా వారి పనిభారాన్ని తగ్గించింది.

ఇప్పుడు సైనికుల కుటుంబాలకు మామూలు జనానికి ఇచ్చే వాటికన్నా ఐదు రెట్ల రేషన్ కూపన్‌లు అధికంగా ఇస్తున్నారు. అయితే వారికి ఐదురెట్ల ఆహార పదార్థాలు లభిస్తున్నాయా అన్నదే అనుమానం. [ఏ. ఏ. ఎస్. ఎస్.]

వర్ధమాన దేశాలనుంచి దిగుమతులపై సుంకాలు రద్దు

మనూభాయ్ షా సంతోషం

జినీవా, ఏప్రిల్ 9: వర్ధమాన దేశాలనుంచి దిగుమతులపై సుంకాలను రద్దుచేయదలచినట్లు సోవియట్ యూనియన్ చేసిన ప్రకటనపట్ల భారత అంతర్జాతీయ వ్యాపారమంత్రి మనూభాయ్ షా హర్షం ప్రకటించారు.

ఇందువల్ల పుండే ప్రయోజనం యావత్తూ ఉత్పత్తి చేసే దేశానికి చెందగలదనీ, వస్తువులకు మంచిధరలు కూడా లభించగలవనీ తాము ఆశిస్తున్నామని ఆయన అన్నారు

ఇక్కడ జరుగుతున్న ప్రపంచ వ్యాపార సమావేశంగురించి ప్రస్తావిస్తూ శ్రీషా ఇట్లా అన్నారు బడుగుదేశాలలో దారిద్ర్యం, నిరుద్యోగ సమస్యలపై 80 వర్ధమాన దేశాలవారు ఏక కంఠంలో మాట్లాడాయి మహాసభ తాలూకు 5 సంఘాలూ సర్వ విషయాలు సాకల్యంగా చర్చించవలసినదిగా అలవంచన్న దేశాలకూ వర్ధమానదేశాలకూ, మధ్యనూ, ఇటు వర్ధమానదేశాలో వాటివాటి మధ్యనూ సంతృప్తికరమైన సమాధానాలు కుదరగలవని ఆశిస్తున్నాను, ఈ మహాసభవల్ల వర్ధమాన దేశాల సమస్యలకు తగు పరిష్కార మార్గాలను సూచించగలదని భావిస్తున్నాను.

వర్ధమానదేశాల పురోభివృద్ధికి రోడ్డుపడటానికి సుంకాలు వర్తకానికి సంబంధించిన సాధారణ ఒప్పందపు వ్యవస్థ వచనేసే తీరు తేన్నులు మారారి ఇప్పటివరకూ అది సవవన్న దేశాలకే ఉపకరిస్తోంది. ఇకపై అది వర్ధమాన దేశాలకు ఉపకరించాలి.

రష్యా నిర్ణయం

జెనీవా, ఏప్రిల్ 8: 1965 జనవరి 1 వ తేదీనుండి బడుగుదేశాలనుండి చేసుకునే దిగుమతులకు టారిఫ్ సుంకాలన్నిటిని రష్యా రద్దుచేస్తుందని రష్యా ప్రపంచ వ్యాపారసభ తాలూకు అంతర్జాతీయ వ్యాపార వివరణ సంఘానికి వెల్లడిచేశారు.

రష్యా ప్రతినిధి శ్రీ విక్టర్ స్టాంకర్‌జన్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న రాజ్యాలు కోరిన ప్రకారం బడుగు రాజ్యాలనుండి తెప్పించుకునే పరకులపై టారిఫ్ సుంకాలన్నిటినీ రష్యా 1965 జనవరి 1 వ తేదీ నుండి రద్దుచేయడానికి నిశ్చయించుకున్నదని చెప్పారు.

రష్యా అభివృద్ధిచెందుతున్న రాజ్యాలనుండి ప్రాథమికవస్తువులు, కొంతవరకు తయారు చేయబడిన సరకులు, పూర్తిగా తయారుచేయబడిన వస్తువులకొనుగోలుకుగూడా పెంచుతుంది.

వివిధరకాల ఉత్పత్తిలో రష్యా ఈదేశాలతో సహకరించటానికి సిద్ధంగా ఉన్నది.

అభివృద్ధి చెందుతున్న రాజ్యాలమధ్య జరిగే వ్యాపారానికి రష్యా ప్రోత్సాహం యిస్తుంది. ఇందులో ఆ దేశాలతో తాను జరిపే వ్యాపారానికి నష్టం వాటిల్లినా రష్యా లక్ష్యపెట్టదు.

ఈ చివరి మూడు ప్రతిపాదనలను మొట్టమొదట రష్యా విదేశీమంత్రి శ్రీ నికోలాయ్ ఎటోరిటెర్ రెండువారాలక్రితం ప్రకటించినట్లు వెల్లడిచేశారు.

జమ్మూ జైలు నుంచి షేక్ అబ్దుల్లా విడుదల

"ఈద్" వెళ్ళగానే ఢిల్లీకి ప్రయాణం : కాశ్మీరు అంతటాఆనందం: శ్రీనగరులోస్వాగతసన్నాహాలు

జమ్మూ, ఏప్రిల్ 8: కాశ్మీరు కుట్ర కేసులో అరెస్టయి ఆరు సంవత్సరాలుగా నిర్బంధంలో వున్న కాశ్మీరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ షేక్ మహమ్మద్ అబ్దుల్లా నేడిక్కడ స్పెషల్ జైలు నుంచి విడుదలైనారు. మరో 13 గురు నిందితులు కూడా విడుదలైనారు. మిగతా 12 మంది పరారీలో వున్నట్లు ప్రకటించబడింది.

రష్ట్రీ శ్రేయస్సును కాంక్షించి, విశ్వాసంతో, కేసు ఉపసంహారానికు అనుమతి కోరుతూ ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన సరళాన్ను ఆమోదించి అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ ఎం. కె. టికూ విడుదల ఉత్తర్వు జారీచేశారు. నిందితులకు, ఆపూర్వర్లకు, అందరకూ ఇది వర్తిస్తుందని తమ ఉత్తర్వులో పేర్కొన్నారు.

విడుదలకాగానే పురవీధులలో గొప్ప పూరేగింపు మూడుమైళ్ల పొడవున సాగింది. వేలాదిజనం ఇరువైపుల నిలబడి పార్థనలు గావించారు. చాక్‌లెట్‌రంగు ఖాదీ టోపీ, ఖాదీజాకెట్, ధరించిన షేక్‌అబ్దుల్లా ప్రజల అభివందనాలను స్వీకరించారు. చాలా మంది జనం ఇండ్లకప్పుల మీదకూడా చేరి అబ్దుల్లా పూరేగింపును చూశారు. మార్గమంతా చక్కగా అలంకరించబడింది. దారి పొడవునా అభిమానులు పూలమాలలు సమర్పించారు. రెండుచోట్ల తెల్లని పావురాలను ప్రజలు ఎగురవేశారు. టపాకాయలు కాల్చారు.

"హిందూ – ముస్లిం – సిక్ ఐక్యత వర్ధిల్లాలి" "కాశ్మీరు సింహం వర్ధిల్లాలి" "మా నాయకుడు షేక్‌అబ్దుల్లా" అని నినాదాలు గావించారు. జైలువద్ద పూరేగింపు బయలుదేరే సమయంలో "మహాత్మాగాంధీ అమర్‌రహే" అన్న నినాదంకూడా చేశారు.

ఆశ్వికులు, స్కూటర్లపై ఎక్కినవారు, ముందు నడుస్తుండగా రెసిడెన్సీ రోడ్డు గుండా చేరినరికి కాశ్మీరు మాజీ పరిశ్రమల మంత్రి గులాం నబీ సోగామీ సమర్పించిన పూలమాలలను షేక్ తరఫున ఒక వాలంటీరు స్వీకరించాడు.

జైలువదలి వెళ్లేముందు జైలు సిబ్బందికి అబ్దుల్లా అల్పాహారవిందు చేశారు. ప్రార్థనలు జరిపారు. ఉదయం కోర్టులో న్యాయమూర్తి ప్రాసిక్యూషన్ ప్రతిపాదనను ఆమోదించగానే మీర్జా అఫ్‌జల్‌బేగ్ మాట్లాడుతూ తమవిడుదల ఇప్పటికంటె సౌఖ్యవంతమయిన, శాంతియుతమయిన, గౌరవప్రదమయిన, కాశ్మీర్ అవతరణకు ప్రథమచర్యగాగుడన్నారు

కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ రేపుఉదయం షేక్‌అబ్దుల్లాను కలుసుకుంటారు 1953 ఆగస్టు 9 వ బర్త్‌రోజ్ అరెస్టయిన షేక్‌అబ్దుల్లా శ్రీ సాదిక్‌ను కలుసుకోవడం ఇదే ప్రథమం కాగలదు.

అబ్దుల్లాను విడుదుచేయడం ఎంతయినా బాగున్నదటూ కార్యాచరణసంఘ ప్రముఖ సభ్యుడు మౌలానా సయ్యద్ మసూదీ నేడు ప్రధాని శ్రీ నెహ్రూకు, శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రికి, తంతి సందేశాలు పంపారు.

షేక్ అబ్దుల్లా శ్రీ నెహ్రూకు వ్రాసిన లేఖలో వారి ఆరోగ్యంపట్ల తమ ఆందోళన వెల్లడించారు. ఈద్ పండుగ వెళ్లగానే షేక్ ఢిల్లీ సందర్శిస్తారని ఆయన సన్నిహితులొకరు చెప్పారు.

రేడియోలో అబ్దుల్లా విడుదల వార్త వినగానే శ్రీనగరులో జనం పెక్కుచోట్ల బాణాసంచా కాల్చారు. అబ్దుల్లా వర్ధిల్లాలంటూ నినాదాలు గావించారు. సాయంత్రం ఇండ్లు, దుకాణాలు, అన్నీ అలంకరించబడినవి.

ఈ విడుదలపట్ల ఆచార్య వినోబాభావే చాలా సంతృప్తిని వెల్లడించారు. దీనివల్ల కాశ్మీరులోనేగాక దేశమంతటా ప్రోత్సాహకరమయిన వాతావరణం ఏర్పడగలదన్నారు. నార్వాలో ప్రార్థనాంతర సమావేశంలో ప్రసంగిస్తూ ప్రస్తుతం సాగుతున్న భారత–పాకిస్తాన్ హోం మంత్రుల సమావేశం ఉభయదేశాలమధ్య మైత్రి సత్సంబంధాలు, నెలకొనడానికి దోహదమిస్తుందని ఆశించారు. ఏ దేశమూకూడా అనుమానం, అపనమ్మకాలతో ముందుకు పోరేదన్నారు.

షేక్ అబ్దుల్లా విడుదలను అభినందిస్తూ పండితి టెలిగ్రాములు నేడు శ్రీనగరు టెలిగ్రాఫ్ కార్యాలయంలో స్వీకరించబడినవి. ఆయనకు ఈనెల 15 వ తేదీన ఇక్కడ మన స్వాగత మిచ్చుటకై రాష్ట్రపరిషత్ సంఘం, ప్రెస్లిసెట్ (సెంట్, కాశ్మీరు రాజకీయ మహాసభ ఏర్పాట్లు చేస్తున్నాయి.

రాజస్థాన్ సరిహద్దు

11 మంది పాకిస్తానీల అరెస్టు

బికనీర్, ఏప్రిల్ 8: బర్మేరీజిల్లా సరిహద్దుగ్రామాలకుచెందిన మరో ఆరుగురు వ్యక్తులు అరెస్టయినారు. జాతీయ వ్యతిరేక కార్యకలాపాలు సాగించారనే ఆరోపణపై భారత రక్షణ నిబంధనల క్రింద యీ అరెస్టులు జరిగినట్లు నేడు యిక్కడికి అందిన అధికార వార్తలను బట్టి తెలియవచ్చింది.

ఈ సందర్భంలో బర్మేర్ జిల్లాలో యింతవరకు మొత్తం 11 మంది అరెస్టయినారు. వారివద్ద పాకిస్తానీ సాహిత్యం కొంత పట్టుపడ్డట్లు పోలీసులు తెలియజేశారు.

వర్ధమాన దేశాలనుంచి దిగుమతులపై సుంకాలు రద్దు

మనూభాయ్ షా సంతోషం

జినీవా, ఏప్రిల్ 9: వర్ధమాన దేశాలనుంచి దిగుమతులపై సుంకాలను రద్దుచేయదలచినట్లు సోవియట్ యూనియన్ చేసిన ప్రకటనపట్ల భారత అంతర్జాతీయ వ్యాపారమంత్రి మనూభాయ్ షా హర్షం ప్రకటించారు.

ఇందువల్ల పుండే ప్రయోజనం యావత్తూ ఉత్పత్తి చేసే దేశానికి చెందగలదనీ, వస్తువులకు మంచిధరలు కూడా లభించగలవనీ తాము ఆశిస్తున్నామని ఆయన అన్నారు

ఇక్కడ జరుగుతున్న ప్రపంచ వ్యాపార సమావేశంగురించి ప్రస్తావిస్తూ శ్రీషా ఇట్లా అన్నారు బడుగుదేశాలలో దారిద్ర్యం, నిరుద్యోగ సమస్యలపై 80 వర్ధమాన దేశాలవారు ఏక కంఠంలో మాట్లాడాయి మహాసభ తాలూకు 5 సంఘాలూ సర్వ విషయాలు సాకల్యంగా చర్చించవలసినదిగా అలవంచన్న దేశాలకూ వర్ధమానదేశాలకూ, మధ్యనూ, ఇటు వర్ధమానదేశాలో వాటివాటి మధ్యనూ సంతృప్తికరమైన సమాధానాలు కుదరగలవని ఆశిస్తున్నాను, ఈ మహాసభవల్ల వర్ధమాన దేశాల సమస్యలకు తగు పరిష్కార మార్గాలను సూచించగలదని భావిస్తున్నాను.

వర్ధమానదేశాల పురోభివృద్ధికి రోడ్డుపడటానికి సుంకాలు వర్తకానికి సంబంధించిన సాధారణ ఒప్పందపు వ్యవస్థ వచనేసే తీరు తేన్నులు మారారి ఇప్పటివరకూ అది సవవన్న దేశాలకే ఉపకరిస్తోంది. ఇకపై అది వర్ధమాన దేశాలకు ఉపకరించాలి.

రష్యా నిర్ణయం

జెనీవా, ఏప్రిల్ 8: 1965 జనవరి 1 వ తేదీనుండి బడుగుదేశాలనుండి చేసుకునే దిగుమతులకు టారిఫ్ సుంకాలన్నిటిని రష్యా రద్దుచేస్తుందని రష్యా ప్రపంచ వ్యాపారసభ తాలూకు అంతర్జాతీయ వ్యాపార వివరణ సంఘానికి వెల్లడిచేశారు.

రష్యా ప్రతినిధి శ్రీ విక్టర్ స్టాంకర్‌జన్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న రాజ్యాలు కోరిన ప్రకారం బడుగు రాజ్యాలనుండి తెప్పించుకునే పరకులపై టారిఫ్ సుంకాలన్నిటినీ రష్యా 1965 జనవరి 1 వ తేదీ నుండి రద్దుచేయడానికి నిశ్చయించుకున్నదని చెప్పారు.

రష్యా అభివృద్ధిచెందుతున్న రాజ్యాలనుండి ప్రాథమికవస్తువులు, కొంతవరకు తయారు చేయబడిన సరకులు, పూర్తిగా తయారుచేయబడిన వస్తువులకొనుగోలుకుగూడా పెంచుతుంది.

వివిధరకాల ఉత్పత్తిలో రష్యా ఈదేశాలతో సహకరించటానికి సిద్ధంగా ఉన్నది.

అభివృద్ధి చెందుతున్న రాజ్యాలమధ్య జరిగే వ్యాపారానికి రష్యా ప్రోత్సాహం యిస్తుంది. ఇందులో ఆ దేశాలతో తాను జరిపే వ్యాపారానికి నష్టం వాటిల్లినా రష్యా లక్ష్యపెట్టదు.

ఈ చివరి మూడు ప్రతిపాదనలను మొట్టమొదట రష్యా విదేశీమంత్రి శ్రీ నికోలాయ్ ఎటోరిటెర్ రెండువారాలక్రితం ప్రకటించినట్లు వెల్లడిచేశారు.

ఆంధ్రలో పంటల భీమా పథకం అమ

* వర్గప్రకటనలు *

ఆంధ్రప్రదేశ్ సర్వీస్‌కమీషన్ పరీక్ష పేపర్లు జవాబులతో నెం3-50 లై బ్రేరీసర్వీస్ కమీషన్ పరీక్షపేపర్లు జవాబులతో నెలకు 3/-పోస్టేజి ఫ్రీపథకము.న్యూస్ బుక్ డిపో-రాజమండ్రి-2.

టెండరు నోటీసు

నెల్లూరు మునిసిపాలిటీ

1964-65 సం॥నకు అవసరమైన ఈ క్రింద వివరింపబడిన సామగ్రి సప్లయి చేయుటకు సీలుచేసిన టెండర్లు నిర్ణీత ఫారములలో 21-4-64 తేది సా॥ 4 గం. వరకు అంగీకరింపబడును. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రము 4-30 గంటలకు మునిసిపల్ కమీషనరుగారిచే తెరువబడును. టెండరు ఫారములు, టెండరు షరతులు మునిసిపల్ ఆఫీసు పనిచేయు వేళలలో రు 2 లు (2/-) చెల్లించిన మీదట పొందవచ్చును.

డిపాజిటు

1. అనాథ శిశు శరణాలయమునకు అన్న రు. నర మైన ఆహారపు దినుసులు సప్లయి చేయుటకు 50
2. మునిసిపల్ ఆయుర్వేద ఆసుపత్రులకు ఆయుర్వేద మందు దినుసులు సప్లయి చేయుటకు 50
3. మునిసిపల్ యూనాని ఆసుపత్రికి యూ నాని మందు దినుసులు సప్లయి చేయుటకు 50
4. అప్పు, బైండింగు పనులకు 50
5. స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు 200
6. స్టేపుల్ టేంగు సామానులకు 50
7. పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగు శాఖలకు కావలసిన చిల్లర సామానులు ఆనగా తట్టలు, బుట్టలు, సున్నము, బక్కెట్లు, చీపురుగట్టలు, మొదలగునవి సప్లయిచేయుటకు 50
8. పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగు శాఖలకు కావలసిన ఆయిల్సు (పెట్రోలు మొదలైన) సప్లయి చేయుటకు 50

నెల్లూరు 4-4-64 } జి. నరసింహస్వామి, మునిసిపల్ కమిషనర్.

కృష్ణవేణి థియేటర్ - మద్రాసు టి.నగర్ బస్ టర్మినస్‌వద్ద. ఫోన్: 42151
మద్రాస్‌నగరంలో మొదటిదఫా వచ్చిన చిత్రం
ప్రతి దినము 3 ఆటలు
Geisha Girl (గైషాగర్ల్)
ఈరాత్రివచ్చి గైషాఅమ్మాయిల కలుసుకోండి వారు అద్భుతమైనవారు జపాన్ ప్రధానిని కూడా చూడవచ్చు. స్టిరిఫోనిక్ ఆర్టిస్ట్:

టెండరు నోటీసు

తర్నూలు మునిసిపాలిటీ

1964-65 సంవత్సరమునకు మునిసిపల్ లారీలకు కావలసిన పెట్రోలు, మోటారు ఆయిల్స్ సప్లయి చేయుటకు నిర్ణీత ఫారములలో సీలు వేయబడిన టెండర్లు కమీషనరు గారికి తే 25-4-64 ది సా॥ 4 గంటలకు గాని లేక అంతకు ముందుగాగాని చేరునట్లు కోరబడుచున్నవి. షెడ్యూల్సుతోకూడిన టెండరు ఫారము సెట్టు 1 కి రు. 1-02 న.పైసలు చెల్లించి పొందవచ్చును.

డి. విశ్వనాథరెడ్డి,
మునిసిపల్ కమీషనరు, కర్నూలు.

టెండరు నోటీసు

కడవకుదురు పంచాయతీ

(గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, కడవకుదురు పంచాయతీలో ఈ క్రింద ఉదహరించిన బిల్డింగును కట్టుటకు 17-4-64 సాయంత్రము 3 గంటలకు పంచాయతీ ఆఫీసు నందు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 5 గంటలకు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

పని పేరు: ఆఫీసు భవనము కట్టుట
ఎస్టిమేటు: రు. 4400
ధరావతు: రు. 220

కడవకుదురు 6-4-64 } తోట సుబ్బారావు ప్రెసిడెంటు, కడవకుదురు పంచాయతీ.

2 వ వారము
శ్రీనివాస — విజయవాడ
న్యూ టాకీ — నెల్లూరు
సాంజ్ బారసవేరా
మీనాకుమారి, గురుదత్, మహమూద్
శుభారంభ మొ॥
సంగీతం: శంకర్ జైకిషన్
11-4-64 నుండి న్యూటాకీలో
శ్రీ కృష్ణా — రాజమండ్రి
త్వరలో : పూర్ణా - పైజాగ్
—పూర్ణా ప్రొడక్షన్స్ రిలీజ్
Suvarna

దక్షిణ రైల్వే

మద్రాసు సెంట్రల్, ఢిల్లీలమధ్య శీఘ్రముగా చెడిపోవు వస్తువుల రవాణాకు ఏర్‌కండిషన్డు పార్సెలు వాన్ సర్వీసు.

మద్రాసు సెంట్రలు, ఢిల్లీల మధ్య నెం. 17 మరియు 18 జనతా ఎక్స్‌ప్రెస్‌లలో శీఘ్రముగా చెడిపోవునటువంటి తమలపాకులు, గుడ్లు, కూరగాయలు, పండ్లు, అల్లము వగైరా వస్తువుల రవాణాకు ఒక ఏర్‌కండిషన్డు పార్సెలు వాను కార్యక్రమము ప్రకారముగా నడుపబడుచున్నది.

2. ఈ ఏర్‌కండిషన్డు వానులో అటువంటి చెడిపోవు వస్తువుల రవాణావలని ఉపయోగములు :

(ఎ) రవాణా సమయమునందు యీ వస్తువులు తాజాతనము కలిగియుండును.
(బి) గమ్యస్థానమువరకు అవి సక్రమముగా నుండి, కొంతకాలం వుండును.
(సి) రంగువెలయుట, చెడిపోవుట వంటివి చాలవరకు తగ్గింపబడును.
(డి) నాశమగుట, గుణం చెడుటవంటివి ప్రయాణంలో చాలవరకు తగ్గింపబడును.

3. ఈ వాన్ నడుపబడు కార్యక్రమమునుగూర్చి స్టేషన్ సూపరింటెండెంటు మద్రాసు సెంట్రలు మరియు ఢిల్లీ వారిదగ్గర తెలుసుకొనవచ్చును.

4. వ్యాపారస్థులందరు యీ సదుపాయమును తమ వీలునుబట్టి వుపయోగించమని కోరడమైనది. చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

వ్యాయామ శిక్షణ, జాతీయ క్రమశిక్షణ
అత్యవసర పథకము క్రింద
రీఓరియంటేషన్ తరగతులు

పరిగణింపబడిన మిడిల్, సెకండరీ పాఠశాలలో పనిచేస్తూన్న వ్యాయామ శిక్షకులకు నేషనల్ డిసిప్లిన్‌స్కీమ్, డైరెక్టరేట్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, భారతప్రభుత్వమువారి వ్యాయామశిక్షణ, జాతీయక్రమశిక్షణ, అత్యవసర పథకముక్రింద నిర్వహింపబడే రీఓరియంటేషన్ తరగతులలో ప్రవేశమునకై సర్వీసులోవున్న వ్యాయామ శిక్షకులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హత : అభ్యర్థులు 45 సంవత్సరాలకు లోపు వయస్సు కలిగి ఆరోగ్యకరీత్యా అర్హులై వుండాలి. ఎస్.సి.సి./ఎ.సి.సి శిక్షకులు దరఖాస్తు చేయుటకు అర్హులు కారు.

కాలపరిమితి : వ్యాయామశాస్త్రములో పరిగణింపబడిన డిప్లొమా/సర్టిఫికెట్ కలవారికి మూడుమాసములు డిప్లొమా/సర్టిఫికెట్ లేనివారికి నాలుగుమాసములు.

అలవెన్సులు : స్టైపెండు వెలకు రూ.60. మరియు కిట్ అలవెన్సుకూడా శిక్షణకాలములో లభిస్తుంది; కేంద్ర/రాష్ట్రప్రభుత్వములచే టి.ఎ.వెల్లించబడుతుంది.

భావిలో అవకాశాలు: జాతీయ క్రమశిక్షణ,వ్యాయామ శిక్షణపథకముక్రింద ఆయాపాఠశాలలచేత పూర్తికాలము పనిచేసే వ్యాయామ శిక్షకులుగా నియమించబడినట్లైతే, ఈ రీఓరియంటేషను కోర్సును విజయవంతముగా పూర్తిచేసినవారికి డిప్లొమా/సర్టిఫికెట్ పొందినవారైతే ప్రత్యేక అలవెన్సుక్రింద వెలకు రూ.15,డిప్లొమా/సర్టిఫికెట్ పొందనివారైతే వెలకు రూ. 10 ఇవ్వబడుతుంది.

కోర్సులు : డిప్లొమా/సర్టిఫికెట్ పొందినవారికి: (i) పంచకులా (చండిగడ్‌కి సమీపములో) ఐదవ రీఓరియంటేషన్ కోర్సు 1964 ఏప్రిల్ 27 వ తేదీ నుండి ప్రారంభమౌతుంది. (ii) పాట్నా (కలకత్తాకు సమీపములో) మొదటి రీఓరియంటేషన్ కోర్సు త్వరలో ప్రకటింపబడే తేదీనుండి ప్రారంభమౌతుంది.

డిప్లొమా/సర్టిఫికెట్ పొందని ఉపాధ్యాయులకు: చోకీ (జబల్‌పూర్ సమీపములో) మొదటి రీఓరియంటేషను కోర్సు త్వరలో ప్రకటింపబడే తేదీనుండి ప్రారంభింపబడుతుంది.

రిజిస్ట్రేషను : అర్హులైన అభ్యర్థులు ఆయా రాష్ట్రాల లేక యూనియన్ ప్రాంతాల డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్/డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ వారివద్ద తమ పేర్లను రిజిస్టరు చేసుకొనవచ్చును.

జాతీయ క్రమశిక్షణ పథకం

DA-64/25

భారతీయ కుటుంబం ఒకటి మొత్తంగా హత్య

పాక్ గూండాల ఘాతుకచర్య

జమ్మూ ఏప్రిల్ 9 : సాయుధులైన పాకిస్తానీ దుండగులు, యిక్కడికి ఆగ్నేయంగా 36 మైళ్ల దూరంలో ఉన్న గగ్వాల్ అనే సరిహద్దు గ్రామంపై దాడిచేసి ఒక కుటుంబం కుటుంబాన్ని మహా దారుణంగా హత్య చేసినట్లు రాత్రి యిక్కడికి అందిన సర్వహానాన్నిబట్టి తెలియవచ్చింది. ఆ కుటుంబంలో యిద్దరు స్త్రీలు, ఒక శిశువుతో సహా అయిదుగురు సభ్యులున్నారు.

ఈ దుండగులు ఆ యింటిలోని యావత్తు ఆస్తిపాస్తులనుగూడా కొల్లగొట్టుకొని పోయారు.

పోలీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం. ఎం. వజీర్ పరిస్థితిని స్వయంగా పరిశీలించటంకోసం ఆ గ్రామానికి వెళ్లారు.

నేపాల్లో డకోటా విమానానికి ప్రమాదం

రేడియో ఆఫీసర్ కాంతారావుతో సహా ఉద్యోగులు నల్గురూ క్షేమం

కలకత్తా, ఏప్రిల్ 8 : నేపాల్ ప్రాంతంలో సప్లయిలు విడిచిపెట్టే డకోటా విమానం ఒకటి, నిన్న ఒక విమానాశ్రయంవద్ద దిగుతూ కూలిపోయిందనీ, అయితే అందులోని నలుగురూ గాయపడకుండా తప్పించుకొని బయటపడ్డారనీ యిక్కడికి వస్తున్నవార్తలు పేర్కొన్నాయి.

నిన్న మధ్యాహ్నం మోహన్‌బారీముండి బయలుదేరిన ఆ విమానం, విమానాశ్రయాన్ని తాకటంతోనే నిస్సత్తువుకున్నట్లు తెలుస్తున్నది.

ఆ విమానంలోని నలుగురు కెప్టెన్ సి.డి. ఎన్. సింగ్, నవ్ట్ ఆఫీసర్ టి. జి. పిన్నా, రేడియో ఆఫీసర్ కాంతారావు, సరుకు భద్రపరచే ఉద్యోగి ఎన్. భౌమిక్.

ఒంగోలు లో అగ్నిప్రమాదం

ఒంగోలు, ఏప్రిల్ 7: ఇక్కడ వున్న గిడ్డంగి అగ్నిప్రమాదానికిలోనై దెబ్బతిన్నది. అగ్నిమాపకకేంద్రం అధికారి శ్రీ పి. ఎల్లారావు తమ సిబ్బందితో వెంటనే వెళ్లి మంటలార్పారు.

ఈ అగ్నిప్రమాదంవల్ల సుమారు 15 వేలు నష్టం సంభవించివుంటుందని అంచనా. (స్వ. వి.)

కవిత్రయ జయంతులు

నెల్లూరు, ఏప్రిల్ 8: నెల్లూరు వర్తమాన సమాజము యాజమాన్యమున ఈ నెల 11, 12 తేదీలలో శ్రీ లక్ష్మీ నరసారెడ్డిగారి పురమందిరమున కవిత్రయ జయంతులు జరుగును.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, ఏప్రిల్ 8: మే నాయిదా ధరలు నేడు ఇలా వున్నవి.

ప్రారంభం ధర	33.70
ముగింపు ధర	33.88

పై ఫోటోలో గల శ్రీ శ్రీమతి కమలాబాయి వేలాయుధన్ కన్నించుట లేదు. వయస్సు 27 సం॥లు, ఎత్తు 5'-3"వచ్చిన శరీరఛాయ, కొంచెము స్థూలశరీరము, ఎడమ ముంజేయిపై 'యల్లమ్మ' అని తెలుగులో పచ్చ పొడవబడియున్నది. ఆమెను జాడలు తెలిసిన 50 రూ. ప్రయాణఖర్చులు బహుమతిగా యివ్వబడును. శ్రీమతి కమలాబాయి 7-3-64తేది కాచిగూడలోసా॥5-15గం॥కుమన్‌మాడుపోవు రైలుఎక్కి,ఇంతవరకు ఇంటికిచేరలేదు.తె.వేలాయుధన్ C/o మె॥ జనరల్ కన్స్ట్రక్షన్స్ ప్రశాంత్,కోర్టురోడ్, బొరంగాబాద్(దక్కన్)

ఎ. ఐ. ఆర్. న్యూఢిల్లీ

తెలుగులో వార్తాపఠనములుగను, అనువాదములుగను ఉద్యోగముల జాబితాలో చేరుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఖాళీలు యేర్పడినప్పుడు ఈ జాబితానుంచి వెలకు రు. 300/- జీతముపై పార్టుటర్ము కాంట్రాక్టుమీద ఉద్యోగములు ఇవ్వబడును. అవసరమగు అర్హతలు : (ఎ) బ్రాడ్‌కాస్టింగుకు తగిన కంఠము కలిగియుండి, స్వచ్ఛమైన ఉచ్చారణ కలిగియుండి చక్కగా వలుకగలవేర్పు (బి) మంచి జనరల్ ఎడ్యుకేషన్, ముఖ్యంగా యూనివర్శిటీ డిగ్రీ లేక దానికిసమానమైనది, ఇతర భారతీయ భాషలలో లేక మరియు దేవనాగరి లిపిలో ప్రావీణ్యము, జర్నలిజంలో అనుభవము వున్నమంచిది. వయస్సు: 30-4-64 తేదినాటికి 20-45 సం॥ల మధ్య. ఎక్కువ యోగ్యతలు గలవారికి వయోపరిమితిలో సడలింపు చూపబడును. అభ్యర్థులు తమ స్వంత ఖర్చుతో డైరెక్టర్ జనరల్, ఆలిండియా రేడియో, వారు నిర్ణయించు తేదీకి పరీక్షలకు హాజరు కావలయును.

దరఖాస్తులకు రు. 1/- (మనియార్డరు ద్వారాగాని లేక ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారాగాని) చెల్లించి, డైరెక్టర్ ఆఫ్ న్యూస్ సర్వీసెస్, ఆలిండియా రేడియో, న్యూఢిల్లీ, వద్దనుంచి పొందిన ఫారములలోనే పంపవలెను. దరఖాస్తులు వారికి 30-4-1964 తేదీ సా.5గం॥లోగా చేరవలెను.DA-24-(3)/63

గోదావరిడెల్టాలో రెండో పంటకు జనవరిలో నాట్లు

సాంద్రవ్యవసాయ సంస్కరణ సంఘం చేపట్టిన పరిశీలన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8: గోదావరిడెల్టాలో రెండవ పంటనాట్లు జనవరిలోనే ప్రారంభించడానికిగల అవకాశాలనుగూర్చి పరిశీలించడానికి, వుత్పత్తిని పెంచే అవకాశాలను అన్వేషించడానికి సాంద్రవ్యవసాయ పథకము నవరణ సంఘం రివిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ యం. టి. రాజు అధ్యక్షతను పశ్చిమ గోదావరిజిల్లా పాలమూరులో ఏప్రిల్ 10 న సమావేశమవుతున్నది. ఈ సమావేశానికి తూర్పు, పడమర గోదావరి జిల్లాల కలెక్టర్లు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, కృష్ణా, గుంటూరుజిల్లాల కలెక్టర్లు, జిల్లా పరిషత్‌ల అధ్యక్షులు హాజరవుతున్నారు.

గోదావరిజిల్లాల్లో రెండవ పంట క్రింద దాదాపు రెండున్నరలక్షల యకరాలల్లో పంట వున్నది. మార్చి 15 కు గోదావరి కాలవలకు నీరు అందజేయడము కష్టమగుచున్నది. జనవరిలోనే నాట్లు ప్రారంభించి మార్చి మాసములో కోతలకు గల అవకాశముగూర్చి పాలమూరులో పరిశీలనలు జరుగుచున్నవి. 500 యకరాల భూఖండములో ఈ పరిశీలన జరుపుచున్నారు. ఇందువల్ల పంట హెచ్చుచేసే అవకాశాలు వున్నవి. ఇదివరకు రెండవ పంటకు నీరులభించని కాలవలకు నీరు అందివ్వవచ్చునని, వుత్పత్తిని పెంచవచ్చునని ప్రజీణుల అభిప్రాయమై వున్నది. ఈ పథకము అమలు అయినప్పుడు గోదావరి డెల్టాలో రెండవపంటక్రింద హెచ్చు భూమి సాగులోకివచ్చే అవకాశాలు పుష్కలముగా వున్నాయని అధికార ప్రతినిధి ఒకరు అన్నారు.

సహకార సంఘానికి భూమి దఖలు

నిలుపుచేస్తూ రివిన్యూమంత్రి ఉత్తర్వు

హైదరాబాద్, ఏప్రిల్ 8 : రివిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి సహకారసంఘం నొకదానికి, బంజారాహిల్సు దగ్గర 1100 యకరాల భూమి దఖలును నిలుపు చేస్తూ వుత్తర్వు చేశారు. శాసనసభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం (శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, తదితరులుచేసిన విమర్శలకు సమాధానమిచ్చారు.

"బంజారాహిల్సుకు ఆరుమైళ్ళదూరంలో 'పోష్' కాలనీని నిర్మించుటకు న్యాయశాఖ కార్యదర్శి శ్రీ డి. సూర్యనారాయణస్వామి అధ్యక్షతను ఒక సహకారగృహ నిర్మాణసంఘం ఏర్పడింది. మంత్రులందరు, మాజీమంత్రులు ఉన్నత ఉద్యోగులు సభ్యులుగాచేరుటకు అంగీకరించారు నగరములో రద్దీని తగ్గించే ఉద్దేశ్యముతోను, నగరశివార్లలో పట్టణాన్ని వృద్ధిచేసేనిమిత్తము ప్రభుత్వం ఈ 1100 యకరాలను 2500 ల చదరపుగజాలు రు 200 చొప్పున సంఘానికి విక్రయిస్తామని హామీ ఇచ్చింది. ఎల్లాగో. ఈ వార్త బయటకుపొక్కి, బడ్జెటు సమావేశములో ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది."

ఈ ఆందోళన ఫలితముగా రివిన్యూమంత్రి భూమి విక్రయాన్ని నిలుపుచేశారు.

ఖమ్మంజిల్లా ఆస్పత్రికి నూతన భవనాలు

శ్రీ సంజీవరెడ్డి శంకుస్థాపన

కొత్తగూడెం, ఏప్రిల్ 6 : శాసనసభా కాంగ్రెసు పక్ష నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు రు 20 లక్షలతో నిర్మించనున్న ఖమ్మంజిల్లా కేంద్ర ఆస్పత్రికి శంకుస్థాపన చేశారు. ఖమ్మం, శ్రీకాకుళంలాంటి పెద్దజిల్లాలకువచ్చా ఆస్పత్రులు లేవనీ, ఆర్థికంగా చిక్కులు ఉన్నప్పటికీ వీనిని నిర్మించాలని నిశ్చయించినట్లు ఆయన తెలియజేశారు.

ఖమ్మం నిమ్మదిగా అభివృద్ధి అవుతున్నందుకు సంతోషమనీ, ఈ ఆస్పత్రి నిర్మాణము ఉపయోగకరముగా ఉండగలదని ఆశిస్తున్నామని శ్రీ సంజీవిరెడ్డి చెప్పారు.

రాష్ట్రంలోని ప్రణాళికా ప్రగతి పట్ల సంతృప్తిని వెల్లడించారు. తృతీయ ప్రణాళికాంతమునకు రు 305 కోట్లకు బదులు రు 320 కోట్లు ఖర్చు కావచ్చని శ్రీ సంజీవరెడ్డి సూచించారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షోపన్యాసములో నాల్గవ ప్రణాళికలో రాష్ట్రములో ప్రతి బ్లాకులో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగలవని అన్నారు.

ఆరోగ్య శాఖామంత్రి శ్రీ శివదాసు,ప్రసాద్, శ్రీయుతులు సంజీవరెడ్డి, కావూరు, బ్రహ్మానందరెడ్డి స్వాగతము చెప్పి స్థూల సూచనలు చేశారు. ఆస్పత్రి నిర్మాణ పథకమును పురస్కరించి 'ఆర్థిక సహాయం సమకూర్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు. శ్రీ నీలం సిద్ధారెడ్డి వందన సమర్పణ చేశారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఏప్రిల్ 9 : శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. వన్నబియ్యం
2. దొడ్డబియ్యం
3. అక్కులుబియ్యం
4. నంబరు19 బియ్యం
5. గొటి బియ్యం
6. నెం. 24 బియ్యం
7. ఎస్. కె. కే. బియ్యం
8. కుసుమ బియ్యం
10. డిల్లిబోగాలు బియ్యం
11. తెల్ల జొన్నలు 48/51
12. దాప్తి జొన్నలు 40/44
13. పచ్చ జొన్నలు 39/41
14. వనుపు 110/132
15. కందులు 72/76.25
16. ఎర్రకందులు 65/72
17. పెసలు 64/72
18. మినుములు 63/68
19. లంకలు
20. శనగలు 58/58.75
21. ఉలవులు 33.75/34.25
22. తెల్లము 50/58
23. మిర్చి 150/210
24. చింతపండు 60/80
25. ఉలి గడ 14/17
27. గోధుమలు 74/90
27. పిరగోధుమలు 58/60
28. పుక్క గోధుమలు
29. కుసుమలు 53/55
30. నువ్వులు 110/125
31. ఇలాతి వలుకు చిన్నవి 80/89
32. ఇలాతి పప్పు పెద్దది 115/116
33. ఆముదాలు 60/63.50
34. వత్తి గింజలు 34.50/39.50
35. మూనె 19.00
36. పెద్ద కందిపప్పు 100/103
37. చిన్న కందిపప్పు 90/94
38. పెసరపప్పు 90/92
39. శనగ పప్పు 92/96
40. సీప శనగ పప్పు 71/72
41. మినపప్పు 80/81
42. లంక పప్పు 63/64
43. ధనియాలు 115/125
44. ఇలాతికాయ

వెండి మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 8: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 43080.

1. వెండి 1కిలోగ్రాము రు. 255-00
2. వెండి 10 గ్రాములు రు. 2-60

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఏప్రిల్ 9 :

వెండి కిలోగ్రాం	రు. 260.00
వెండి చిల్లరధర (10 గ్రా॥లు)	రు. 2.62

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద చిల్లరగా (100 కిలోగ్రాములు)	రెడి రు 196.00

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా	రు. 29.00

ఆముదం

(100 కిలో గ్రాం) తిరువత్తూరు	రు. 150.00

వేరుశనగకాయలు

మేలురకం పంట 80 కిలోగ్రాం బోల్డు	
సుపీరియర్ శీతాకాలపు పంట	రు. 80-00
కోడైపట్టాణి	రు. 78-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)	
క్విలన్ యం. యస్.	రు. 46.50
ఆరోన్	రు. 46.00
రాజా	రు. 46.00

సేవికల సదస్సు: అప్పారావుచే ప్రారంభం

విజయవాడ, ఏప్రిల్ 6 : రాష్ట్రప్రభుత్వం పూనుకున్న వివిధ సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రఎక్సైజు, సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నేడిక్కడ గ్రామ సేవికలు, జిల్లా ముఖ్య సేవికలకు వివరించారు.

ఆయన ఇక్కడ కృష్ణాజిల్లా ముఖ్య సేవికలు, గ్రామసేవికల మూడురోజుల సదస్సుకు ప్రారంభోత్సవం జరిపారు.

స్త్రీ సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో ప్రధాన పాత్రను ధరించాలని శ్రీ అప్పారావు వారిని కోరారు. అనంతరం ఎదురైన కొన్ని కార్యక్రమాల పట్ల వారు శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.

జిల్లాసంక్షేమ అధికారిణి శ్రీ అంకిసీదు అధ్యక్షత వహించారు. ప్రభుత్వం, సంఘాయత సమితులు యిచ్చిన సహాయాన్ని సముచితంగా వినియోగించి సమాజాభ్యుదయానికి పాటుపడాలని ఆయన సేవికలకు విజ్ఞప్తి చేశారు.

మదరాసు వార్తలు

మద్రాస్‌లో మోటార్ల వుత్పత్తి తగ్గుదల

మద్రాస్, ఏప్రిల్ 8: మద్రాస్‌రాష్ట్రంలో 1963 లో మోటార్ కార్ల వుత్పత్తి అంతకు సంవత్సరంకంటె తగ్గింది. అయితే సైకిళ్లు, మోటారుసైకిళ్ల వుత్పత్తి నిలబడివుంది. 1963 లో 273,000 సైకిళ్లు, 5500 మోటారు సైకిళ్లు తయారు అయినాయి. కార్లవుత్పత్తి అంతకు సంవత్సరమునుండి 1963 కు 3641 నుంచి 3340 కి తగ్గింది, లారీల వుత్పత్తి 2835 నుండి 2730 కి పడిపోయింది.

మద్రాస్ అడ్వకేట్ జనరలు

మద్రాస్, ఏప్రిల్ 8 : మద్రాస్ అడ్వకేట్ జనరలు శ్రీ వి. కె. తిరువెంకటాచారి తక్షణము తమని పదవినుండి విడుదలచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరినట్లు విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది. శ్రీ తిరువేంకటాచారి 1951 ఫిబ్రవరిలో అడ్వకేట్ జనరల్‌గా నియుక్తులైనారు.

శాసనపరిషత్ అధ్యక్ష పదవికి ఎన్నిక

మద్రాస్, ఏప్రిల్ 8 : డాక్టర్ పి. వి. వెరియన్ స్థానే శాసనపరిషత్ అధ్యక్షపదవికి ఏప్రిల్ 22 న ఎన్నిక జరుగుతుంది. డాక్టర్ వెరియన్ పరిషత్ సభ్యత్వము ఏప్రిల్ 20తో అంతమగుతున్నది. అధ్యక్షపదవికి నామినేషనులను ఏప్రిల్ 21 మధ్యాహ్నంవరకు పరిషత్ కార్యదర్శి స్వీకరిస్తారు.

రోజుకు 4 లక్షల లీటర్ల పాలు: ప్రభుత్వ లక్ష్యం

మద్రాస్, ఏప్రిల్ 8 : నాల్గవ పణాళికలో సహకారసంఘాలద్వారా రోజుకు 4 లక్షల లీటర్ల పాల వుత్పత్తిని లక్ష్యముగా పెట్టుకొని పాడిపరిశ్రమాభివృద్ధి పథకమును తయారుచేస్తున్నారు. తృతీయప్రణాళికలో 1,60,000 లీటర్లు లక్ష్యముకాగా ప్రణాళిక అంతమయ్యేనాటికి 2 లక్షల లీటర్లవరకు ఉత్పత్తి జరిగే అవకాశము కనిపిస్తున్నది. ఇప్పుడు రాష్ట్రంలో 150 పాల సహకార సంఘాలు వున్నాయి. నాల్గవప్రణాళికలో వీనిని మరో 300 వరకు హెచ్చించదలచారు.

సత్యాగ్రహం

విజయవాడ, ఏప్రిల్ 8: రాష్ట్రమంతటా సత్యాగ్రహాన్ని తీవ్రం చేయుటకు-జాతీయ సత్యాగ్రహసమితి తాలూకు రాష్ట్ర సంఘం ఏకగ్రీవంగా తీర్మానించుకున్నది.

రాష్ట్ర సంఘం నేడిక్కడ సమావేశమైనది.

సత్యాగ్రహంలో రెండవదశగా గ్రామాలలో కూడా పికెటింగ్ జరుపబడుతుందనీ రాష్ట్రములో మంత్రుల పర్యటన సందర్భములలో నల్లజెండాల ప్రదర్శనలు కూడా జరుపబడుతవనీ పత్రికలు వారికిచ్చిన ప్రకటనలో పేర్కొనబడినది.

క్రీడారంగం

తాతా స్పోర్ట్స్‌క్లబ్ చేతిలో హైదరాబాద్ జట్టు ఓటమి

బొంబాయి గోల్డ్ కప్ హాకీ టూర్నమెంట్

బొంబాయి, ఏప్రిల్ 8 : నేడిక్కడ జరిగిన బొంబాయి గోల్డ్‌కప్ హాకీటూర్నమెంటు మూడవ వరుస మ్యాచీలో తాతా స్పోర్ట్స్‌క్లబ్ జట్టు, ఇ. ఎం. ఇ. స్కూలుజట్టును (తిరుమల్ ఘేరీ - హైదరాబాద్) 3-2 గోలులతో ఓడించింది.

ప్రథమార్థంలోనికి తాతాజట్టు 2-1 గోలులతో పైచేయిగా ఉంది. ఇప్పటికి తాతా క్లబ్బుకు మోహన్ బగన్ క్లబ్బుకు కలకత్తా మధ్యపోటీ జరుగుతుంది.

ఇంతకుముందు నడిచిన మరో మూడవ వరుస మ్యాచిలో బెంగుళూర్ ఎస్ ఎస్. పి జట్టు 1-0 గోలుతో 'కోర్ ఆఫ్ సిగ్నల్స్'ను ఓడించింది.

తూర్పు జర్మనీపై భారత్ గెలుపు

జలందర్ హాకీటెస్టు

జలందర్, ఏప్రిల్ 8 : ఇక్కడ ఎస్. పి. స్టేడియంవద్ద నేడుజరిగిన హాకీ టెస్టులో భారత్,తూర్పుజర్మనీ పైవిజయం సాధించింది. మ్యాచి ప్రారంభమైన 15 వ నిముషంలో సెంటర్ ఫార్వర్డ్ హర్‌బందర్ సింగ్ ఆ ఒకేఒక గెలుపుగోలును కొట్టారు

ఉభయులూ గొప్ప పట్టుదలతో ఆడినకారణంగా అరడజనుమందిదాకా గాయపడటము జరిగింది. రెఫరీలు పదే పదే హెచ్చరికలు చేయవలసి వచ్చింది.

జపాన్ - పాకిస్తాన్‌ల తొలి హాకీటెస్టు డ్రా

రావల్పిండి, ఏప్రిల్ 8 : ఇక్కడ జరిగిన మొదటి హాకీటెస్టులో జపాన్ - పాకిస్తాన్ మ్యాచి 'డ్రా' అయింది.

మిగిలిన టెస్టులు లాహోర్, కరాచీలలో జరుగుతవి.

హైదరాబాద్ టేబుల్ టెన్నిస్ టెస్టు

భారతజట్టు ఎన్నిక

హైదరాబాద్,ఏప్రిల్ 8 : ఏప్రిల్ 14 న హైదరాబాద్‌లో యుగోస్లావియాతో జరుగనున్నవాల్డర్ టేబుల్ టెన్నిస్ టెస్టుకుభారత జట్టు నిన్నకేవేయబడ్డట్లు రాత్రి ఒకప్రకటనజరిగింది.

భారతజట్టు : జె. సి. లోరా, ఎస్. ఆర్ ఖోడ్జాజీ,ఆర్. ఆర్. ఛాబాడ్, జి.ఆర్.దివాన్

ఆసియాస్త్రీల హాకీ సమాఖ్య అధ్యక్షురాలుగా బేగం రసూల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 : ఆసియా స్త్రీల హాకీ సమాఖ్య అధ్యక్షురాలుగా బేగమ్ అబిజాన్ రసూల్ ఎన్నికైనారు.

ఈస్ట్ ఏషియాటిక్ పై టి. నగర్ విజయం

మదరాస్ ఫుట్‌బాల్ టోర్నమెంట్

మదరాసు, ఏప్రిల్ 9 : గతసాయంత్రం కార్పొరేషన్ స్టేడియంవద్ద జరిగిన సీనియర్ టివిజన్ సాకర్‌లీగ్ ఛాంపియన్‌షిప్ పోటీలో టి'నగర్ ఫుట్‌బాల్‌క్లబ్, కప్పు విజేతలైన ఈస్ట్‌ఏషియాటిక్‌ను 2-0 గోలులతో ఓడించింది. ఈ పోటీలో టి. నగర్‌కు యిది తొలివిజయం. ఈ ఆటలో టి. 'నగర్ బాట్ సైడ్‌లెఫ్ట్ అర్లిముత్తు, ప్రత

పాక్-భారత్ ప్రతినిధి సంఘాల చర్చల తీరు

ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రులతో పాక్ నాయకుల ఇష్టాగోష్ఠి సమావేశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: భారత్ పాకిస్థాన్ దేశీయ వ్యవహారాల మంత్రుల సమావేశం నిన్న ఏర్పాటు చేసిన రెండు సంఘాలుగా వాటికి అప్పగించబడిన పనులతో ఇంకా సతమత మవుతూనే వున్నవనీ, ఫలితాలకు ఎదురుచూసే దశ ఇంకా ఏర్పడలేదనీ తెలిసింది.

భారత ప్రతినిధివర్గం నాయకుడు నందా పాక్ ప్రతినిధివర్గం నాయకుడు హబీ బుల్లా ఖాన్‌వి ఈ సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో కలుసుకొని ముప్పాగంటసేపు చర్చించారు.

శ్రీ నందా ప్రధానమంత్రి నెహ్రూకి, తోటి మంత్రులకి చర్చలవైనాన్ని తెలిపినట్లు తెలిసింది.

శ్రీ హబీబుల్లాఖాన్ కూడా ప్రధాన మంత్రి నెహ్రూని కలుసుకొని ఒక అరగంటసేపు గడిపాను. తూర్పు పాకిస్థాన్ ఆర్థిక మంత్రి హాఫీజర్ రహ్మాన్ కూడా ఆయన వెంటవున్నారు. దీనికిముందు వీరిరువురూ ఉపరాష్ట్రపతి జాకీర్‌హుస్సేన్ కలుసుకొని 'టీ' త్రాగుతూ ఒకగంటసేపు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

సంఘాలు రెండూ నేడు 5 గంటలసేపు చర్చలు సాగించాయి. ఈ చర్చలుపూర్తి కాలేదు. రేపు తిరిగి జరుగుతాయి. రేపు పదయూనికి ఇవి వైనా నిర్ణయాలకు రాగలిగితే వాటిని మధ్యాహ్నం జరిగే మంత్రుల సమావేశానికి తెలియ బరుస్తారు.

సంఘాలు నేటి ఉదయమూ, మధ్యాహ్నము జరిపిన సమావేశాలు సమరస వాతావరణంలోనే జరిగినా, అస్సాము, త్రిపురా, బెంగాలులోకి పాకిస్థానీల అక్రమ ప్రవేశం సందర్భంలో పాక్ ప్రతినిధులు చూపుతున్న పట్టుదలను బట్టి ఈ చర్చలు సఫలమవుతాయనే ఆశాభావం కానరావటంలేదు.

సంఘాలలో మొదటిది రెండుదేశాలలోనూ మత సామరస్యం నెలకొల్పటం, అల్ప సంఖ్యాకులకు భద్రతనూ, ధైర్యాన్ని కలిగించే పరిస్థితులను ఏర్పరచటం గురించి చర్చించింది.

రెండవ సంఘం అల్పసంఖ్యాక వర్గస్థులు ఇక దేశంనుంచి మరొకదేశానికి వలసపోవటం గురించీ, ఉత్క్రమణల గురించీ చర్చించింది.

మొదటి సంఘంలో భారత్ తరఫున దేశీయ వ్యవహారాలశాఖ అదనపు కార్యదర్శి ఎల్. పి. సింగ్, పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆర్. గుప్త, దేశీయవ్యవహారాలశాఖ సంయుక్త కార్యదర్శి జి. ముఖర్జీ వున్నారు. పాకిస్థాన్ తరఫున తూర్పుపాకిస్థాన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అల్లీ అన్వర్, విదేశీవ్యవహారాలశాఖలో డైరెక్టరు ఎ.ఎ. షేక్ వున్నారు.

రెండవసంఘంలో భారత్ తరఫున దేశీయ వ్యవహారాలశాఖ కార్యదర్శి వి. విశ్వనాథన్, కామన్వెల్త్ కార్యదర్శి సి. ఎస్. ఝా ప్రభృతులూ, పాకిస్థాన్ తరఫున దేశీయ వ్యవహారాలశాఖ కార్యదర్శి ఎ. హెచ్. కురేషీ, విదేశీవ్యవహారాలశాఖ డైరెక్టర్ జనరల్ ఎం. షౌకత్ ప్రభృతులూ వున్నారు.

నేటి సాయంత్రం భారత్ ప్రతినిధులు దేశీయాంగమంత్రి నందాను కలుసుకొని ఈ సంఘాల చర్చల వైనాన్ని ఆయనకు తెలియజేశారు.

భారత పునరావాసశాఖమంత్రి మెహర్ చంద్‌ఖన్నా నేటి మధ్యాహ్నం పాక్ ప్రతినిధులకు భోజనవిందుచేశారు. పాక్ ప్రతినిధివర్గం రాత్రి భారత ప్రతినిధివర్గానికి విందు చేసింది.

నందా ఆశాభావం

దేశీయవ్యవహారాలమంత్రి నందా నేటి సాయంత్రం శ్రీ హబీబుల్లాఖాన్‌ను కలుసుకోవటం అనుకోకుండా జరిగింది. ఇందుకు కారణం, రెండవసంఘం చర్చలలో ఉభయ వర్గాల వైఖరులకు ఎక్కడా పొంతన కుదరేటట్లు కనిపించకపోవటమేనని తెలిసింది.

అస్సాం, త్రిపురా, బెంగాలులోకి పాకిస్థానీల అక్రమంగా ప్రవేశిస్తున్న ముస్లిములను భారతదేశం వెనక్కి పంపేస్తుంటే, వారు భారతీయ ముస్లిములేనని, బాంత్ వారిని వెళ్ళగొట్టుతున్నదనీ, వారు తూర్పుపాకిస్థాన్‌కు వస్తూండటంబట్టే అక్కడా అల్ప సంఖ్యాకులకు ఇబ్బందులు కలుగుతున్నవనీ పాకిస్థానీలు వాదిస్తున్నారు. ఈ సమస్య ఎట్లా తెగుతుందా అన్నదే ఇప్పుడు గడ్డుగా కనిపిస్తున్నది. శ్రీ హబీబుల్లాఖాన్‌తో మాట్లాడినమీదట శ్రీ నందా పత్రికల వారితో ప్రసంగిస్తూ సంతృప్తికరమైన సమాధానం కుదరగలదనే ఆశ తమకు పూర్తిగా కలదన్నారు.

ఈ నెల 3 న కెన్యా ఆఫ్రికా జాతీయ యూనియన్ ప్రతినిధివర్గంవారు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు. రాష్ట్రపతితో, ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ కరియుకి ఎంజిరి మాట్లాడుతున్నప్పటి చిత్రం.

చైనీయులకు రహస్య పత్రాల సరఫరా

శ్రీ సుందరయ్య ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: 1961 లో భారత, చైనా దేశాలమధ్య ఉద్యోగులప్తాయి చర్చలు జరిగిన సమయంలో "వామ" పార్టీ యులు కొందరు, రహస్యపత్రాలను చైనీయులకు అందజేసినట్లు ఆరోపిస్తూ కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలను ఆంధ్ర కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య గట్టిగా ఖండించారు.

తనపార్టీ మిత్రులలో ఒకరు ఢిల్లీలోని ఒక దిగుమతి ఎగుమతి సంస్థలో భాగస్వామిగా ఉన్నారన్న యింకో ఆరోపణను గూడా శ్రీ సుందరయ్య ఖండించారు.

యంత్ర నిర్మాణం పట్ల దేశంలో అమితఉత్సాహం

మోటారుకార్ల ధరలు తగ్గవని సేఠీ వెల్లడి: సమూనాకు లక్షశకటాల ఉత్పత్తికి చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: భారతదేశంలో యంత్ర నిర్మాణ కార్యక్రమం ప్రోత్సాహకరంగా కొనసాగుతున్నదని ఉక్కు, గనులు, భారీఇంజనీరింగ్ శాఖ ఉపమంత్రి శ్రీ పి. సి. సేఠీ నేడు లోక్‌సభలో చెప్పారు.

1961 లో రు 200 కోట్ల విలువగల యంత్రాలు ఉత్పత్తికాగా 1962 లో యీ ఉత్పత్తి రు 250 కోట్లకు పెరిగిందనీ, నిరుడు అది రు 300 కోట్లు అయినట్లు అంచనావేయబడినదనీ ఆయన వెల్లడించారు. దేశంలో యంత్రాలకు గిరాకీ యింకాహెచ్చుగానే వున్నదని చెబుతూ, భారతదేశం యిప్పటికీ ఏడాదికి యింకో రు 300 కోట్ల విలువగల యంత్రాలను దిగుమతి చేసుకుంటున్నదని, తన మంత్రిత్వశాఖ బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చకు సమాధానంగా శ్రీ సేఠీ తెలిపారు. దేశంలో పారిశ్రామికీకరణవల్ల ఉత్సాహం ప్రబలుతున్నకొద్దీ యంత్రాలకు గిరాకీ హెచ్చుతుందన్నారు.

మోటారుకార్లలో 90 శాతం దేశీయభాగాలు

ఈ సంవత్సరాంతానికి భారత ఫ్యాక్టరీల నుంచి తయారయ్యే మోటారుకార్లలో 90 శాతం దేశీయభాగాలు కలిగి వుండగలవని ఆశిస్తున్నట్లు శ్రీ సేఠీ వ్యక్తపరచారు.

అయితే దేశీయభాగాలు హెచ్చుశాతం ఉన్నందువల్ల కార్లధరలు తగ్గగలవని ఆశించే వీల్లేదన్నారు.

దీనికి అనేక యితర కారణాలు ఉన్నాయంటూ, ఒక సమూనాకు (మోడల్) లక్ష శకటాలు చొప్పున ఉత్పత్తిని పెంపుచేయటం ముఖ్యమనీ, యీ లక్ష్యాన్ని సాధించటానికి తీసుకొనవలసిన చర్యలను గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదనిగూడా ఉపమంత్రి తెలియజేశారు.

అంతా సక్రమంగా సాగేపక్షంలో మూడవ ప్రణాళిక ఆఖరుకు భారతదేశం ఏటా 25 వేల కార్లు, 45 వేల వాణిజ్యశకటాలు, 10 వేల జీపులు ఉత్పత్తిచేస్తుందని ఆయన అన్నారు.

ట్రాక్టర్ల తయారీకి ఎక్కువగా లైసెన్సులు

ట్రాక్టర్ల విషయాన్ని ప్రస్తావించి, ట్రాక్టర్లకు మూడవ ప్రణాళికలో నిర్దేశించిన 12 వేల వార్షిక లక్ష్యం కంటె యిప్పుడు గిరాకీ హెచ్చుగా ఉన్నదనీ యీ కారణంచేత ట్రాక్టర్ల తయారీకి యింకా ఎక్కువ సంస్థలకు లైసెన్సు లివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ శ్రీ సేఠీ తెలిపారు.

వినియోగదారుల బొగ్గు కోటాలపై నిర్బంధాలు రద్దు

ఉక్కు, గనులు, భారీఇంజనీరింగ్ శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ దొడ్డా తిమ్మయ్య గూడా చర్చలో కల్పించుకుని బొగ్గుగనుల వద్ద నిలవలు పేరుకొనిఉన్న కారణంగా వినియోగదారులకు నిర్ణయించిన బొగ్గు బొగ్గు కోటాలమీద నిర్బంధాలు ఉండవన్నారు.

వినియోగదారులు, తమ దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వాలు పంపేవరకు నిరీక్షించనవసరంలేకుండా బొగ్గు కంట్రోలర్‌ను నేరుగా దరఖాస్తు చేయటం ద్వారా అదనపు కోటాలు లైసెన్సు చొప్పున పొందవచ్చునని శ్రీ తిమ్మయ్య చెప్పారు.

నేటి చర్చలో పాల్గొన్నసభ్యులు ముఖ్యంగా ఉక్కు ఉత్పత్తి లక్ష్యాలను గురించి మాట్లాడారు. శ్రీ ఇంద్రజిత్ గుప్తా (కమ్యూ) చర్చ ప్రారంభించారు. శ్రీయుతులు నాథ్‌పాయ్, (పి. ఎస్. పి.) ఆర్.ఆర్. మురార్కా, (కాం), కె. సి. పంత్ (కాం), ఎస్. శ్రీ కంఠన్‌నాయర్ (ఇండి – కేరళ), ప్రసంగాలు చేశారు.

శ్రీ సేఠీ తమ ప్రసంగాన్ని ముగించకుండానే సభ వాయిదాపడ్డది.

రైల్వే కోచీలలో సౌకర్యాలు: ఐసిఎఫ్‌లోనే అమర్చే ఏర్పాటు

మద్రాస్, ఏప్రిల్ 8: పెరంబూరులోని ఇంటిగ్రేల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారు అయ్యే పెట్టెలకు ఇకనుంచి సౌకర్యాలు ఫ్యాక్టరీ అనుబంధ కర్మాగారంలోనే అమర్చనున్నారు.

రైల్వే మంత్రిత్వమువారు తయారుచేసిన కార్యక్రమము ననుసరించి వచ్చే రెండు సంవత్సరాలలో ఫాక్టరీలో 1200 'షెల్స్' తయారుకానున్నవి. 1964 జనవరి వరకు 3408 పెట్టెలు తయారు అయ్యాయి. వీనిలో 1515 కోచీలకు సౌకర్యాలు ఫాక్టరీలోనే అమర్చబడినవి. ఇప్పుడు అన్నింటికీ సౌకర్యాల ఏర్పాటు కర్మాగారంలోనే చేయదలచారు. భారత రైల్వేల్లో కింద 1600 బ్రాడ్‌గేజ్ కోచీలతో కలిపి 3000 కోచీలు వున్నాయి. ప్రతి 5 బ్రాడ్‌గేజ్ కోచీలలో ఒకటి. ఐ. సి. ఎఫ్. లో తయారుఅవుతోంది.

రైల్వే వారోత్సవాలు

మద్రాస్, ఏప్రిల్ 9: రైల్వే వారోత్సవములు ఈనెల 10 వ తేదీన ప్రారంభమై రైల్వేలు అంతటా జరుగుతాయి. అత్యవసర పరిస్థితిలో వున్నందున వుత్సవాలు ఏప్రిల్ 15, 16 తేదీలకు పరిమితము చేయబడినవి. ఏప్రిల్ 16 సా. 6 గంటలకు పెరంబూరులో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరిగే వుత్సవానికి మైసూరు సాంఘిక సంక్షేమశాఖమంత్రి శ్రీమతి యశోధర దాసప్ప అధ్యక్షత వహించారు.

దక్షిణరైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ ఇ. ఇ. కోటీశ్వరన్ 9 వ తేదీ రాత్రి 8-45 గంటలకు ఆకాశవాణి మద్రాస్ నుండి ప్రసంగిస్తారు. దక్షిణాది కేంద్రం నుండి ప్రాంతీయ భాషల్లోకూడా ప్రసంగముల ప్రసారము జరుగుతుంది. ఏప్రిల్ 16 వ తేదీన రాత్రి 8-30 లకు చీఫ్ ఇంజనీరు శ్రీ ఎస్. రామ్‌మూర్తి విజయవాడ కేంద్రము నుండి ప్రసంగిస్తారు. ఆ తేదీనే మద్రాస్‌లోను డివిజనల్ కార్యాలయాలు, కార్మికశాలలు, ఎక్కువ సిబ్బందిపుండే స్టేషనులలో ఉద్యోగులు సిబ్బందిమధ్య సామరస్యము పెంపొందే నిమిత్తము పార్టీలు జరుగుతాయి. మద్రాస్‌లోను, డివిజనలు కార్యాలయాల్లోను ఏప్రిల్ 16 న వైజ్ఞానిక ప్రదర్శనములు ఏర్పాటు చేస్తున్నారు.

జుగ్గేర్ గ్రామంలో ఆయుధాల పట్టివేత

విమాన విధ్వంసక శతఘ్నివున్న వైనం

లక్నో, ఏప్రిల్ 8: ఇక్కడకు 14 మైళ్ళదూరంలో వున్న జుగ్గేర్ గ్రామంలో ఒక పాతఇంట్లో విమాన విధ్వంసక శతఘ్ని మొదలు రైఫుల్సువరకు పెద్ద మొత్తంలో ఆయుధాలు పటుబడ్డాయి. ఇవి ఒకపెట్టెలో వున్నాయట.

ఈ ఆయుధాలలో విమాన విధ్వంసక శతఘ్నికాక, ఒక తేలికమిషన్ తుపాకి, ఒక డబుల్ బారల్‌మిషను, చాలా రైఫుల్సు వున్నాయి.

పోలీసులు ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

న్యూస్‌ప్రింటు కోటా

కోతలు అమలుజరక్క పోవచ్చు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: 500 టన్నుల కన్న అధికంగా న్యూస్‌ప్రింటుకు వాడకం చేస్తున్న పత్రికలకు న్యూస్‌ప్రింటు కోటాలను $7\frac{1}{2}$ శాతం మొదలు 15 శాతంవరకు తగ్గించే ఏర్పాట్లు అమలుచేయబడక పోవచ్చునని తెలియవస్తున్నది.

1964-65 లో న్యూస్‌ప్రింటు కోటా యింపు విధానంపై సమాచారమంత్రి శ్రీ సిన్హా, ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారితో మంతనాలు జరిపారు. ఈ మంతనాల మూలంగా 1963-64 లో పరిస్థితిని ఇప్పుడుగూడా కొనసాగించడానికి ఏర్పాట్లు జరిగే అవకాశం ఏర్పడినట్లు భావించబడుతున్నది.

హైదరాబాద్ జిల్లా కాంగ్రెసు కార్యవర్గం

హైదరాబాద్, ఏప్రిల్ 6: హైదరాబాద్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. చెన్నారెడ్డి ఈ క్రిందివారితో నూతన కార్యవర్గమును ఏర్పాటుచేశారు.

ఉపాధ్యక్షులు: శ్రీ అరిగె రామస్వామి, శ్రీ కె. జగన్మోహనరెడ్డి (పరిగి). కోశాధికారి: శ్రీ యన్. బాలరాజయ్యగౌడ్, సభ్యులు: శ్రీయుతులు యం. భోజ్ రెడ్డి, బి. సిద్దప్ప, సి. విశ్వనాథం, యం. వీర మల్లప్ప, యం. మానిక్‌రావు, పి. అనంతరెడ్డి, బన్వంత్ రెడ్డి, కె. సత్యనారాయణ రెడ్డి, కె. సిద్దప్ప, శ్రీ ఎస్. వెంకట్రామరెడ్డి, యన్. సీతారామ రెడ్డి, జనార్దనరావు, వి. నారాయణరెడ్డి, కె. ప్రభాకరరెడ్డి, శ్రీమతి సంగం లక్ష్మీబాయమ్మ యం.పి.

శ్రీ యం. వీర మల్లప్ప, శ్రీ కె. ప్రభాకరరెడ్డి కార్యదర్శులుగా పనిచేస్తారు. నూతన కార్యవర్గం ప్రథమసమావేశము ట్రూపుబజార్‌లోని జిల్లాకాంగ్రెసు కార్యాలయంలో జరుగుతుంది.





బాయర్ (ఇండియా) లి.

డాల్ఫ

పంపిణీదారులు: జెఫ్రీ మేనర్స్ & కంపెనీ లిమిటెడ్

మీ కలల పంట కాస్సెల్స్ ఫ్యాన్



తక్కువ ఒల్టేజితోకూడా తిరుగుతుంది

దేశమంతటా విద్యుచ్ఛక్తి కొరత వల్ల సాధారణం కావడంచేత, భారీపరిశ్రమలు వున్నచోట్ల దూరధారంనుంచి విద్యుచ్ఛక్తి సరఫరా అయ్యే చోట్లను తక్కువ వోల్టేజి ప్రాంతాలు ఏర్పడి వున్నవి. తక్కువ వోల్టేజి ప్రాంతాలలో ఫ్యానులు సరక అతి కష్టంగా వుంటుంది. మీరు తక్కువ వోల్టేజిగల ప్రాంతాలలో వుండివుంటే మీకు కావలసినట్లే తక్కువ వోల్టేజితో పైగా సమర్థంగా తిరిగే ఫ్యాన్‌ల కాస్సెల్స్ డీలర్‌వద్ద లభ్యం కాగలవు.

అమ్మకందార్లు:

కాస్సెల్స్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్

లక్డీకాపూల్ రోడ్, హైదరాబాద్

BE-157 TE.

రైల్వేలలో మీ ప్రస్తుత ఆస్తులు



ప్రణాళిక ప్రకారం పురోగతి

రైలు రవాణా శక్తి అవసరాలతో తులతూగుతున్నది

భారత రైల్వేలపై అనుదినము సుమారు 10,000 రైళ్లు నడుస్తున్నాయి. రోజుకు దాదాపు 50 లక్షల ప్రయాణీకులు, 5 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా అత్యవసర వస్తువులు వివిధ గమ్యస్థానాలకు రవాణా అవుతున్నాయి. 1950-51లో 930 లక్షల మెట్రిక్ టన్నుల సరకు రవాణా కాగా గత సంవత్సరం ఆ రవాణా 1940 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది.

ఈ విశాల దేశపు వివిధ విభాగాలను కలుపుతూ భారత రైల్వేలు జాతీయ సమైక్యతా బంధాలను మరింత దృఢతరం చేస్తాయి.

భావి నవ భారతాన్ని నిర్మించుటలో గల గురుతరమైన బాధ్యతలు గుర్తెరిగి, భారత రైల్వేలు ముందు రాగల పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నాయి.

జాతికి

INDIAN RAILWAYS

111 ఏళ్ల సేవ

దేశాభివృద్ధికి ప్రజల అభ్యుదయానికి

భారత రైల్వేలు

వ్యక్తికి సేవ జాతి నిర్మాణం చేస్తున్నాయి

VAPI/IR-1-TE

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ అధికవైశాఖ బ॥ త్రయోదశి 1964 సం॥ ఏప్రిల్ 10 శుక్రవారం
బ॥ త్రయోదశి రా. 11-21; పూర్వాభాద్ర రా. 11-2; వర్జ్యం ఉ. 6-10 ల 7-42 కు.
బ॥ చతుర్దశి ఏప్రిల్ 11 శనివారం
శు॥ చతుర్దశి రా. 8-58; ఉత్తరాభాద్ర రా. 9-24; వర్జ్యం ప. 7-58 ల 9-28 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవరి యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నది సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ అధికవైశాఖ॥ త్రయోదశి
శుక్రవారం

షేక్ అబ్దుల్లా

షేక్ అబ్దుల్లాను జైలునుంచి వదిలిపెట్టారు; ఆయన మీద, కాశ్మీర్ కుట్ర కేసుకు చెందిన ఇతర ముద్దాయిల మీద వున్న ఆరోపణలను ఉపసంహరించడం జరిగింది. అంటే ఎటువంటి నిర్బంధాలు, ప్రతిబంధకాలు పెట్టకుండా కాశ్మీర్ ప్రభుత్వం శ్రీ అబ్దుల్లాను, ఆయన సహచరులను వదిలివేసింది. ఇది ఈ దేశంలో తప్ప మరో దేశంలో జరగడం అసాధ్యమైన విషయం. పాకిస్తాన్‌లో ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఉదంతమే ఇందుకు తార్కాణంగా కన్పిస్తుంది. ఆయన అబ్దుల్లా కన్నా ఎక్కువ కాలం జైలులో వున్నారు; విడుదల చేసిన తర్వాత కూడా ఆయనపై నిర్బంధాలు విధించారు. భారత పాకిస్తాన్‌ల రాజకీయ తత్వాలలోను, వ్యవస్థలలోను, పైఖరులలోను వున్న తేడా ఇది.

అబ్దుల్లాను విడుదల చేయడం వల్ల కాశ్మీర్ రాష్ట్రంలో రాజకీయ వాతావరణ బాగుపడే సావకాశం వున్నది గనుక విడుదల చేయడానికి నిర్ణయించడం జరిగిందని ప్రధాని శ్రీ సాదిక్ ప్రకటించివున్నారు. కాశ్మీర్ రాజకీయ వాతావరణం అంటే ఇక్కడ ఆ రాష్ట్రంలోని ఆంతరంగిక పరిస్థితులని మాత్రమే అర్థం. అంతే గాని, లేక భారతదేశంలో గాని ఎవరైనా ఈ విలీనాన్ని వద్దంటే, వారు పాకిస్తాన్‌కు పంతిపాట పాడుతున్నవారు, భారత దేశాన్ని కాశ్మీర్‌ను బలహీన పరుస్తున్నవారు అవుతారు.

ఈ పరిస్థితులలో పాకిస్తాన్ అబ్దుల్లాను ఏదోవిధంగా దువ్వుదామను చూస్తున్నది. ఆయూబ్ తో మంతనాలకు శ్రీ అబ్దుల్లాను శ్రీ భుట్టో ఆహ్వానించడంలో అంతరార్థం అదే. ఇంతవరకు అబ్దుల్లా ఈ ఆహ్వానాన్ని గురించి వివరంగా మాట్లాడలేదు. కాని ముందు ముందు ఏమిచేస్తారో తెలియదు. ఇప్పటికి 10 సంవత్సరాల క్రితం అబ్దుల్లా పైఖరి కాశ్మీర్ అభ్యుదయానికి, భారత విధానాలకు అననుకూలంగా పెడ తిరిగినందువల్లనే ఆయనను అరెస్టుచేయడం జరిగింది. ఇప్పుడు తిరిగి ఆయనలో అటువంటి అభిప్రాయాలనే ప్రోత్సహించేయాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నది. అబ్దుల్లా తిరిగి ఈ ఎత్తులకు తల ఒగ్గుతారా? లేక కాశ్మీర్‌తోసహా అఖిల భారతదేశం యోగక్షేమాలను ఆకళింపు చేసుకొని నవ్యమైన పంథా త్రొక్కుతారా?

వల జరిగిన చర్చలవల్ల అబ్దుల్లా విడుదల సాధ్యమైందని ఒక ప్రగల్భప్రసంగం చేశారు. అది నిజం కాదు; ఎందుచేతనంటే, అబ్దుల్లా జైలులో వుండగా కాశ్మీర్ సమస్యపై భద్రతా మండలి చాలాసార్లు చర్చ జరిపింది; ఈ చర్చలలో పాక్ ప్రతినిధులు అబ్దుల్లా సంగతి ప్రస్తావిస్తూనే వున్నారు. కాని, అప్పుడు ఏ సందర్భంలోను అబ్దుల్లా విడుదల జరగలేదు; ఆ విడుదల ప్రస్తావే రాలేదు. కాబట్టి మండలిలో చర్చలకు అబ్దుల్లా విడుదలకు ఎంత మాత్రం సంబంధం వుండదు.

ఇన్నిసంవత్సరాల కారాగార వాసంవల్ల అబ్దుల్లాలో పూర్వపు అభిప్రాయాలే కరుడు గట్టకు పోయాయో లేక, సడలాయో చెప్పలేము. ఇటీవల ఆయన విలేఖరులతో జరిపిన గోష్ఠులు మూలంగా ఆయన మనస్సు ఎట్లా పనిచేస్తున్నదీ విశదం కావడంలేదు. కాని కొంతకాలం క్రింగట తనకు విశ్వాస పాత్రులైన వారికి ఆయన చెప్పినట్లు వెలువడిన వార్తలను బట్టి చూస్తే జనవాక్యనిర్ధారణ, స్వతంత్ర కాశ్మీర్ మొదలైన పిడివాదాలను షేక్ అబ్దుల్లా వదిలి పెట్టకున్నట్లే కనిపిస్తుంది. కాని కాశ్మీర్‌కు స్వయం పరిపాలన వుండాలని ఆయన అనుకుంటున్నట్లు తెలుస్తుంది; అయితే ఈ స్వయంపాలన అంటే ఏమిటో తెలియడంలేదు. భారత రాజ్యాంగంలో కాశ్మీర్‌కు సంబంధించి ఒక సూత్రం వున్నది; దాన్ని తొలగించడానికి ఇప్పుడు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ ప్రయత్నాలు తగవని అబ్దుల్లా అభిప్రాయమా? లేక, ఆయన చెప్పే స్వయం పరిపాలనకు మరో అర్థం ఏమైనా వున్నదా?

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అంచనా ప్రకారం కాశ్మీర్‌లో అధికసంఖ్యాకులయిన ప్రజలు భారత దేశంలో కాశ్మీర్ పూర్తిగా విలీనం అయిపోవాలని కోరుతున్నట్లు తెలుస్తున్నది. భారత ప్రజలు కూడా ఇదే కోరుతున్నారు; పాకిస్తాన్ ఈ విలీనానికి అభ్యంతరం చెబుతున్నది; ఆవిషయం పై నేఇటీవల భద్రతామండలిలో చర్చకూడా జరిపించింది. ఇప్పుడు కాశ్మీర్‌లో గాని, లేక భారతదేశంలో గాని ఎవరైనా ఈ విలీనాన్ని వద్దంటే, వారు పాకిస్తాన్‌కు పంతిపాట పాడుతున్నవారు, భారత దేశాన్ని కాశ్మీర్‌ను బలహీన పరుస్తున్నవారు అవుతారు.

ఈ పరిస్థితులలో పాకిస్తాన్ అబ్దుల్లాను ఏదోవిధంగా దువ్వుదామను చూస్తున్నది. ఆయూబ్ తో మంతనాలకు శ్రీ అబ్దుల్లాను శ్రీ భుట్టో ఆహ్వానించడంలో అంతరార్థం అదే. ఇంతవరకు అబ్దుల్లా ఈ ఆహ్వానాన్ని గురించి వివరంగా మాట్లాడలేదు. కాని ముందు ముందు ఏమిచేస్తారో తెలియదు. ఇప్పటికి 10 సంవత్సరాల క్రితం అబ్దుల్లా పైఖరి కాశ్మీర్ అభ్యుదయానికి, భారత విధానాలకు అననుకూలంగా పెడ తిరిగినందువల్లనే ఆయనను అరెస్టుచేయడం జరిగింది. ఇప్పుడు తిరిగి ఆయనలో అటువంటి అభిప్రాయాలనే ప్రోత్సహించేయాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నది. అబ్దుల్లా తిరిగి ఈ ఎత్తులకు తల ఒగ్గుతారా? లేక కాశ్మీర్‌తోసహా అఖిల భారతదేశం యోగక్షేమాలను ఆకళింపు చేసుకొని నవ్యమైన పంథా త్రొక్కుతారా?

ఒరిస్సా శాసనసభలో తీవ్రమైన ఘర్షణ

ప్రజాసోషలిస్టులపై ముఖ్యమంత్రి విమర్శలకు సభ్యుల ఆగ్రహం: తాజాపరిస్థితిపై ప్రకటన

భువనేశ్వర్, ఏప్రిల్ 7: హింద్ మజ్దూర్ సభ, ప్రజా సోషలిస్టుపార్టీలపై ముఖ్యమంత్రి నిన్న శాసనసభలో చేసిన ఆరోపణల పునరుచ్చరించుకొని నేడు కాంగ్రెసు సభ్యులకు - ప్రజాసోషలిస్టు సభ్యులకుమధ్య తీవ్రమయిన వాగ్యుద్ధం జరగడమే గాక లాబీలలోకి చరచర వెళ్ళి ఇంచుమించు దెబ్బలాటకు దిగారు. కొందరు చొక్కాచేతులు మడిచి సవాలు చేశారు.

ప్రజా సోషలిస్టువర్గ నాయకుడు శ్రీ ప్రసన్న కుమార్‌దాస్ ఒక ఆక్షేపణ లేవదీయడంతో అసలు ఈ గొడవ ప్రారంభమైనది. రూర్కెలా మత కల్లోలాలలో ప్రజా సోషలిస్టు పార్టీ, హింద్ మజ్దూర్ సభలకు ప్రమేయం కలదని ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్ర నిన్న ప్రకటించి ఉన్నారు. దానిని బుజువు చేయలేక పోయారని శ్రీ దాస్ నేడు ఒక ఆక్షేపణ తెలిపారు. దీని వల్ల ఒక అఖిలభారత పార్టీని అవమానించడమే గాక సభవారిని తప్పుదోవన నడిపించే ప్రయత్నం కూడా చేశారు గనుక సభాధిక్కారం జరిగిందని శ్రీ దాస్ వాదించారు.

ప్రజా సోషలిస్టు సభ్యుల రణగొణ ధ్వనులు, అటంకాలు, మధ్య ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజా సోషలిస్టు పార్టీ రూర్కెలా శాఖ "కాశ్మీరు దినోత్సవం" సందర్భంలో విడుదల చేసిన కరపత్రం చదివారు. ఆ నాటి సభలో ఆ పార్టీ నాయకుల ప్రసంగాలపై పోలీసు నివేదికలను కూడా వినిపించారు. స్థానిక హిందువులను ఈ ప్రసంగాలు, కరపత్రం, బాగా రెచ్చగొట్టిన వన్నారు.

వెంటనే ప్రజా సోషలిస్టు సభ్యులు 'రాజీనామా చెయ్యి' అంటూ కేకలు వేశారు. దానిపై ఘర్షణ పెరిగింది. శ్రీ దాసు విడిచి వెళ్ళాక రభస ఆగి పోయింది.

అంతకు ముందు సభాధ్యక్షత వహించిన శ్రీ గంగాధర దత్తా— ముగ్గురు ప్రజా సోషలిస్టు సభ్యులు ప్రతిపాదించ దలచిన ఒక విరామ తీర్మానానికి అనుమతి నిరాకరించారు. గత నెల 28 రాత్రి కర్ఫ్యూ అమలులో ఉండగా కొందరు సైనికులు ఇద్దరు కార్మికులు ఇంట్లో "దౌర్జన్యంగా చొరబడిన" సంఘటనను చర్చించాలని ఆ సభ్యులు కోరారు. పోలీసు శాఖ మంత్రి శ్రీ నీలామణి రౌత్‌రాయ్ ఒక ప్రకటన చేస్తూ జిల్లా అధికారులకు ఫిర్యాదు అందినదని, అవసరమయిన చర్య నిమిత్తం బ్రిగేడియరుకు పంపబడిందని తెలియ జేశారు. సైనిక శాసనం ప్రకారం దర్యాప్తు సాగుతోందన్నారు.

మత కలహాల పరిస్థితిపై ఒక ప్రకటన చేస్తూ రాష్ట్రం అంతటా శాంతి పూర్తిగా నెలకొన్నదని ఉక్కు కార్మాగారంలో మామూలుగా మూడు షిఫ్టులలో పని జరుగుతోందని సైగా సిబ్బంది ఒక రోజు వేతనాన్ని కర్ఫ్యూల బాధితులకు సహాయంగా ఇవ్వదలచినట్లు తెలిసిందని వివరించారు. మొత్తం 1272 మంది అరెస్టు అయారని, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ల, మేజిస్ట్రేట్ల, నియామకం ద్వారా కేసుల సత్వర పరిష్కారం జరిపిస్తున్నామని తెలిపారు. రూర్కెలాలో తగిన సంఖ్యలో రిజర్వు బలగాన్ని శాశ్వతంగా ఉంచే ఏర్పాట్లు చేయాలని నిశ్చయించామన్నారు. దోపిడీ చేయబడిన ఆస్తిలో రు 130 నేం విలువను తిరిగి స్వాధీన మైందని తెలిపారు.

రూర్కెలాలో కర్ఫ్యూ ఇక నుంచి రాత్రి 10 మొదలు తెల్లవారు జామున 4 వరకు ఉంటుంది.

ట్రాక్టర్ క్రిందకు దూకి శ్వేతజాతీయుని మృతి

క్లిప్‌లాండ్‌లో పౌరస్వత్వాలకై పోరాటం

క్లీవ్‌లాండ్, ఏప్రిల్ 8: శ్వేతజాతీయుడైన ఒక చర్చి అధికారి నిన్న నిక్కడ పౌరస్వత్వాలక్షణ ప్రదర్శకులతోపాటు ప్రదర్శనలో పాల్గొంటూ ఒక ట్రాక్టర్‌కు అడ్డం పడేసరికి అది ఆయనను నొక్కివేసింది. ఆస్పత్రికి చేర్చబడగానే ఆయన మృతిచెందారు.

కొత్తగా ఒక స్కూలును నిర్మించేందుకై జరుగుతున్నకృషిని దాదాపు 200 మంది ప్రదర్శకులు వ్యతిరేకించారు. స్కూలుకట్టడంవల్ల ఈ ప్రాంతంలో జాతివివక్షణ అమలులోకి వస్తుందని వారు వాదించారు.

శకటాలపై సీసాలు, రేకులు విసిరిన ప్రదర్శకులు చర్చి అధికారి దారుణమరణం సీమ్మట శోకతిచారు.

మకారియోస్‌కు ఐనోనూ లేఖ: మండలికి ఫిర్యాదుపై సైప్రస్ ఆలోచన

అంకారా, ఏప్రిల్ 8:

సైప్రస్‌లో తనకు మైత్రీ ఒప్పందంపరంగాకల హక్కులలో జోక్యం కలుగజేసుకోడాన్ని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోగలమని టర్కీ ప్రధాని శ్రీ ఇస్మత్ ఇనోనూ సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్‌ను నిన్న హెచ్చరించారు.

సైప్రస్‌నుంచి టర్కీ సైన్యాల ఉపసంహరణకు టర్కిష్ ప్రభుత్వం ఉత్తరువులు జారీ చెయ్యకపోతే ఇక భద్రతామండలికి తాము ఫిర్యాదు చెయ్యవలసి వస్తుందని మకారియోస్ నిన్న సైప్రస్‌లో ఒక గోష్ఠిలో పేర్కొన్నట్లు వార్త అందింది.

టర్కీ ప్రధాని మకారియోస్‌కు తీవ్ర అధిక్షేపణ తెబ్బుతూ మొన్న వ్రాసిన లేఖ నిన్న నిక్కడ వెల్లడి చెయ్యబడింది.

1960 లో సైప్రస్, గ్రీసు, టర్కీలకు జరిగిన మైత్రీ ఒప్పందాన్ని మకారియోస్ తనంత తానుగా రద్దు చెయ్యడం నియమ విరుద్ధమని, వెల్లదని ఆ లేఖలో ఆయన పేర్కొన్నారు.

మకారియోస్ పైఖరి

సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ నిన్న నికోసియాలో (సైప్రస్) విలేకరులతో గోష్ఠి జరుపుతూ సైప్రస్‌లో టర్కిష్ సైన్యాలు ఉండడం చట్టవిరుద్ధమని, సైప్రస్ ప్రాదేశికాధికార ఛిక్కరణ అని అన్నారు.

మైత్రీ ఒప్పందం ప్రకారం టర్కిష్ సేనలకు ఉన్న కొన్ని సరుపాయాలను సైప్రస్ ప్రభుత్వం తొలగించబోతున్నదన్నారు.

శ్రీ మకారియోస్ గ్రీక్ ప్రభుత్వంతో చర్చలకై ఏథెన్సుకు విమానంలో గురువారం వెళ్లనున్నారు. దాదాపు మూడు రోజులు అక్కడ ఉంటారు.

సమితి శాంతిసేవ లక్ష్యం నెరవేరితే అంటే దానికి సైప్రస్‌లోని సెక్యూరిటీ దళాలకు మధ్య సహకారం అవసర మున్నారు.

టర్కిష్‌వారు కనుక సైప్రస్ విభజన యత్నాన్ని విరమించుకొన్నట్లయితే మూడు నెలల లోగానే 'శాంతి సేన లక్ష్యం నెరవేరుతుం దన్నారు.

టర్కీకి గ్రీక్ ప్రభుత్వం సమాధానం

ఏథెన్స్, ఏప్రిల్ 8: సైప్రస్‌లోని గ్రీక్ సంతతివారికి అచ్చటి టర్కిష్ సైనికులపై దాడిచేసే ఆలోచన ఏమాత్రం లేదని తమకు సమాధానం అందినట్లు గ్రీక్ ప్రభుత్వం టర్కీకి నిన్న వ్రాసిన లేఖలో పేర్కొన్నది.

అటువంటి ఆలోచన ఉన్నట్లు ఆరోపిస్తూ టర్కీ ప్రభుత్వం వ్రాసిన లేఖకు సమాధానంగా గ్రీక్ ప్రభుత్వం పై విషయం తెల్పింది.

నికోసియాకు పశ్చిమంగా 24 మైళ్ల దూరంలో ఉన్న మోర్ఫౌలో సమితికార్యక్షేత్రం సైప్రస్‌లోని గ్రీక్ సంతతివారు అటాచ్ అయిందని నికోసియా నుంచి నిన్న వార్త అందింది. నిన్న ఉదయం ఫైరింగ్‌లో కాల్పులు కూడా జరిగినవట.

మొనాపలీల కమిషన్

బి. పి. సిన్హా అధ్యక్షత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: భారతప్రభుత్వం ఏర్పాటు చేయదలచుకున్న మొనాపలీల కమిషన్‌కు భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి.పి.సిన్హాను అధ్యక్షులు నియమించడానికి ఆలోచన జరుగుతున్నట్లు తెలుసున్నది.

ప్రస్తుతం కేంద్రప్రభుత్వం ఆయన్ను ఈ విషయమై, అడుగుతున్నట్లు తెలియవస్తున్నది.

ఈ కమిషన్‌లో అధ్యక్షుడు గాక ఇంకో 6—7గురు సభ్యులు ఉండగలరని, వచ్చే నారంలో ఈ కమిషన్ ఏర్పాటును గురించి ప్రకటన జరుగుతుందని అనుకుంటున్నారు. (ఐ.పి.ఏ)

ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి సమితి ఈ సంవత్సరం మేలో భారత్ దర్శన్ యాత్రను నిర్వహించదలచారు. 40 రోజులు ఈ పర్యటనలో రాష్ట్రరాజధానులన్నింటిని సందర్శించనున్నారు. శ్రీ బి.పుల్లారెడ్డి, యాత్రా సంఘం, ఆర్ట్స్ అండ్ కామర్సు కళాశాల ఉస్మానియా విశ్వవిద్యాలయంకు ఏప్రిల్ 18వ తేదీలోగా వ్రాసి వివరాలు తెలుసుకోవచ్చును.

టర్కీ హక్కులకు భంగం కలుగకుండా చర్యలు

అంకారా, ఏప్రిల్ 8:

సైప్రస్‌లో తనకు మైత్రీ ఒప్పందంపరంగాకల హక్కులలో జోక్యం కలుగజేసుకోడాన్ని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోగలమని టర్కీ ప్రధాని శ్రీ ఇస్మత్ ఇనోనూ సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్‌ను నిన్న హెచ్చరించారు.

సైప్రస్‌నుంచి టర్కీ సైన్యాల ఉపసంహరణకు టర్కిష్ ప్రభుత్వం ఉత్తరువులు జారీ చెయ్యకపోతే ఇక భద్రతామండలికి తాము ఫిర్యాదు చెయ్యవలసి వస్తుందని మకారియోస్ నిన్న సైప్రస్‌లో ఒక గోష్ఠిలో పేర్కొన్నట్లు వార్త అందింది.

టర్కీ ప్రధాని మకారియోస్‌కు తీవ్ర అధిక్షేపణ తెబ్బుతూ మొన్న వ్రాసిన లేఖ నిన్న నిక్కడ వెల్లడి చెయ్యబడింది.

1960 లో సైప్రస్, గ్రీసు, టర్కీలకు జరిగిన మైత్రీ ఒప్పందాన్ని మకారియోస్ తనంత తానుగా రద్దు చెయ్యడం నియమ విరుద్ధమని, వెల్లదని ఆ లేఖలో ఆయన పేర్కొన్నారు.

మకారియోస్ పైఖరి

సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ నిన్న నికోసియాలో (సైప్రస్) విలేకరులతో గోష్ఠి జరుపుతూ సైప్రస్‌లో టర్కిష్ సైన్యాలు ఉండడం చట్టవిరుద్ధమని, సైప్రస్ ప్రాదేశికాధికార ఛిక్కరణ అని అన్నారు.

మైత్రీ ఒప్పందం ప్రకారం టర్కిష్ సేనలకు ఉన్న కొన్ని సరుపాయాలను సైప్రస్ ప్రభుత్వం తొలగించబోతున్నదన్నారు.

శ్రీ మకారియోస్ గ్రీక్ ప్రభుత్వంతో చర్చలకై ఏథెన్సుకు విమానంలో గురువారం వెళ్లనున్నారు. దాదాపు మూడు రోజులు అక్కడ ఉంటారు.

సమితి శాంతిసేవ లక్ష్యం నెరవేరితే అంటే దానికి సైప్రస్‌లోని సెక్యూరిటీ దళాలకు మధ్య సహకారం అవసర మున్నారు.

టర్కిష్‌వారు కనుక సైప్రస్ విభజన యత్నాన్ని విరమించుకొన్నట్లయితే మూడు నెలల లోగానే 'శాంతి సేన లక్ష్యం నెరవేరుతుం దన్నారు.

టర్కీకి గ్రీక్ ప్రభుత్వం సమాధానం

ఏథెన్స్, ఏప్రిల్ 8: సైప్రస్‌లోని గ్రీక్ సంతతివారికి అచ్చటి టర్కిష్ సైనికులపై దాడిచేసే ఆలోచన ఏమాత్రం లేదని తమకు సమాధానం అందినట్లు గ్రీక్ ప్రభుత్వం టర్కీకి నిన్న వ్రాసిన లేఖలో పేర్కొన్నది.

అటువంటి ఆలోచన ఉన్నట్లు ఆరోపిస్తూ టర్కీ ప్రభుత్వం వ్రాసిన లేఖకు సమాధానంగా గ్రీక్ ప్రభుత్వం పై విషయం తెల్పింది.

నికోసియాకు పశ్చిమంగా 24 మైళ్ల దూరంలో ఉన్న మోర్ఫౌలో సమితికార్యక్షేత్రం సైప్రస్‌లోని గ్రీక్ సంతతివారు అటాచ్ అయిందని నికోసియా నుంచి నిన్న వార్త అందింది. నిన్న ఉదయం ఫైరింగ్‌లో కాల్పులు కూడా జరిగినవట.

తూర్పు పాకిస్తాన్ కాందిశీకులు

అదిలాబాద్‌లో 2 వేల కుటుంబాలకు ఏర్పాట్లు

హైదరాబాద్, ఏప్రిల్ 8: అదిలాబాద్ జిల్లాలో 12 వేల యకరాల అరణ్యాన్ని ఛేదించి పాకిస్తాన్‌నుండివచ్చే కాందిశీకుల పునరావాసానికు ఇవ్వనున్నట్లు రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు వ్రకిక ప్రతినిధులతో చెప్పారు. దాదాపు రెండువేల కుటుంబాలకు పునరావాసముకల్పించనున్నారు. అరణ్య చ్ఛేదనమునకు అయ్యే ఖర్చుతోసహా పునరావాసమునకుగాను అయ్యేఖర్చునంతను భారతప్రభుత్వమువారే భరిస్తారని, ప్రస్తుతానికి వెంటనే నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 500, కాలవ దగ్గర 200, బెల్లంపల్లి ప్రాంతంలో 300 ల కుటుంబాలు మొత్తము మొయ్యి కుటుంబాలకు పునరావాసము కల్పించనున్నట్లు రెవిన్యూ మంత్రి తెలిసుజేశారు.

క్రమ, సమ పద్ధతిలో పరిశ్రమల అభివృద్ధి

కొత్తబ్యాంకు ప్రయోజనం: భట్టాచార్య వివరణ

బొంబాయి, ఏప్రిల్ 7: దేశంలో పారిశ్రామికాభివృద్ధిని తీవ్రతరం చెయ్యడానికి ఉద్యమించిన ఈ తరుణంలో పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు (ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) ఒక ముఖ్యమైన కొరతను తీర్చగలసంస్థ అవుతుందని రిజర్వుబ్యాంకి గవర్నర్ శ్రీ పి. సి. భట్టాచార్య నేడు పేర్కొన్నారు. పారిశ్రామిక ఆర్థిక సహాయసంస్థలలో దీనికి అగ్రస్థానం వుంటుందని కూడా ఆయన అన్నారు.

పరిశ్రమల అదనపు పెట్టుబడిసంస్థ అరవైవార్షిక సమావేశంలో సంస్థ అధ్యక్షుని హోదాలో ఆయన మాట్లాడుతూ పై అభివృద్ధి బ్యాంకు స్థాపనకు ఒక బిల్లు ప్రస్తుతం పార్లమెంటు పరిశీలనలో వున్నదని, అది పరిశ్రమల సక్రమ పద్ధతులలో సమపాళంగా పరిశ్రమలు అభివృద్ధిచెందేందుకు తోడ్పడగలదని తాను విశ్వసిస్తున్నా నన్నారు.

మొత్తమీద పారిశ్రామికవ్యాప్తికి, ప్రత్యేకించి కొన్ని పరిశ్రమలకు నిధుల చేరికను ప్రభుత్వం కొన్ని ప్రాథమికపు చేర్పాట్లు చేసినదని శ్రీ భట్టాచార్య తెలిపారు. అనతి కాలంలోనే దేశ ఆర్థికవ్యవస్థను సమవిష్మం చెయ్యడానికి డోహాద ప్రవర్గల కొన్ని పరిశ్రమలకు నిధులు, ఇతర సదుపాయాలు ధారాపాతినగ సమకూరడానికి ప్రాథమికపు చర్యలు తీసుకొన్నదన్నారు.

ప్రభుత్వపు చర్యలఫలితంగా ఆర్థికసంస్థల నుంచి, చిన్న పెద్ద బ్యాంకులనుంచి, ఆర్థిక, అభివృద్ధి సంస్థలనుంచి అభిలభారత రాష్ట్ర స్థాయిలో సహాయం అధికంగా కోరబడగలదన్నారు.

సంస్థలరంగంలో ఒక పెద్దకొరతను పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు తీర్చుతుందంటూ శ్రీ భట్టాచార్య ఇంకా యిలా అన్నారు:

అభివృద్ధి బ్యాంకువంటి అగ్రగామి సంస్థకు, పుష్కలంగా నిధులు వుంటేనే ఆర్థికసంస్థలకు అండగావుండి పెద్దతరగతి, మధ్యరకం, చిన్న పరిశ్రమలకు దీర్ఘకాలిక, మధ్యకాలిక ఆర్థికపు సదుపాయాలు సమకూర్చే కార్యక్రమాలను సమన్వయ పరచుతుంది. సన్నాహాలన్నింటా అవసరమైన ఏర్పాటు ఈ విధంగా తీరిపోతుంది.

"పరిశ్రమల అదనపు పెట్టుబడి సంస్థ చాలాశక్తిని పుంచుకొన్నది. కేంద్ర ప్రభుత్వంనుంచి తీసుకొన్న సొమ్ము కుపూర్తి నాటుగుపంతుల వడ్డీ చెల్లించే స్థోమతు సదినంపాదించుకోగలిగింది.

కేంద్ర ప్రభుత్వం మొదట ప్రత్యేకించిన 26 కోట్ల రూపాయలను ఈ సంస్థ తీసివేసుకొన్నది. పి.ఎల్. 480 నిధి ల నుంచి కూడా తీసుకొన్నది. కొత్తగా బ్యాంకులు కోరే వారికి సహాయపడడానికి నిధులు సమకూర్చగలమని ప్రభుత్వము మాటయిచ్చింది.

ఎగుమతులను పరపతిని సమకూర్చడానికి నిరుడు ప్రారంభించిన పథకం ఫలితంగా ఈ సంవత్సరంలోనుంచి వ్యాపారం జరుగుతుంది. పరిమితకాలంలో తిరిగి చెల్లించడానికి తక్కువ వడ్డీపై బుకాయింపు సమకూర్చడం ఆపథకం లక్ష్యమై వున్నది.

హైదరాబాద్, ఏప్రిల్ 8: కడపజిల్లా, తమ్మలపల్లి గ్రామంలో ఏప్రిల్ 5న ఇరువర్గాల మధ్య కొట్లాటలో నారాయణరెడ్డి అనే వానిని చంపినట్లు ఇక్కడికి అందిన వార్తద్వారా తెలిసింది.

ఆరోగ్యం అభివృద్ధికి ప్రభుత్వ కృషి

ప్రపంచఆరోగ్య దినోత్సవంలో మంత్రి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 8: దేశ వ్యాప్తముగా బి.సి.జి టీకాల కార్యక్రమమును అమలు జరుపుట ద్వారాను ఆస్పత్రులలో సదుకలను హెచ్చించుట ద్వారాను, క్షయ నిరోధక కార్యక్రమమును అమలు జరుపుట ద్వారాను ప్రభుత్వము చేయగల్గినదంతా చేస్తున్నట్లు ఆరోగ్య శాఖామంత్రి శ్రీ శివరావు ప్రసాద్ నిన్న సాయంత్రం చెప్పారు.

రాష్ట్రప్రభుత్వము వారు రవీంద్ర భారతిలో ఏర్పాటుచేసిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవము మాట్లాడుతూ ప్రభుత్వములో సహకరించి ఈ సౌకర్యాలను పరిపూర్ణముగా వినియోగించుకోవలసిన బాధ్యత ప్రజలపై ఉన్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి అన్నారు.

క్షయ లాంటి నివారణకు కృషిచేస్తున్న అధికార సంస్థలలో పూర్తిగా సహకరిస్తామని ప్రతిజ్ఞ తీసుకువాలని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

క్షయ దాని వ్యాధుల నిర్మూలన ప్రపంచములో ఎంత సాధనసంపత్తి ఉన్న దేశాలకైనా సాధ్యముగాదని, ప్రజల సహకారములేనిదే ఈ సమస్య పరిష్కారము గాదని ఆయన అన్నారు.

అంతకుముందు శ్రీ బనార్జీలాల్‌గుప్తా మాట్లాడుతూ క్షయవ్యాధి పట్టణాల నుండి పల్లెలకు వ్యాపించిందని, అనేక మంది ఈ వ్యాధికి బలి అవుతున్నారని చెప్పారు.

అమెరికా సహాయ కార్యక్రమం క్రింద ఆరోగ్య విద్యకు సంబంధించిన సలహాదారుడు శ్రీ పి.యల్.రిలీ, శ్రీ అక్బరలీఖాన్ మాట్లాడారు.

ఇద్దరు, ముగ్గురు పిల్లలున్న స్త్రీలకు ఇక పిల్లలు పుట్టకుండా చేయుటకు వీలుగా శాసనముచేయాలని శ్రీమతి సీతాకుమారి కోరారు. డాక్టరు యం.ఎ. రెహమాన్ రోగులను చూచేందుకు గాను 'ఉపచార సంఘాలను' ఏర్పాటుచేయాలని కార్పొరేషన్‌కు సూచించారు.

ప్రారంభములో ప్రజారోగ్యశాఖ తాత్కాలిక డైరెక్టరు స్వాగతము చెప్పారు.

ఉత్తరప్రదేశ్ తగాదా

లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఉత్తరప్రదేశ్‌లో శాసనసభకు హైకోర్టుకు తగాదా కొనసాగిన సందర్భంలో రాష్ట్రపతి గవర్నర్ రాష్ట్రపతి రాజధాని లేకపోవడాన్నిగురించి నేడు లోక్‌సభలో ప్రస్తావనవచ్చింది.

ఆ సందర్భంలో గవర్నర్ అక్కడ లేకపోవడంవల్ల అవ్యవహారాలపై రాష్ట్రపతి ముందుగా ఈ తగాదాను సుప్రీంకోర్టుకు నివేదించే విషయమై 'ఇబ్బంది' కల్గలేదాఅని, గవర్నర్ అంతకాలంలో రాష్ట్రరాజధానిలో లేకపోడానికి కారణం ఏమిటని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

ఆ ప్రశ్నకు సమాధానం ఇస్తూ దేశీయాంగ వ్యవహారాలశాఖ సహాయమంత్రి శ్రీ జె. ఎల్. పాథి ఇదికొంచెం సందిగ్ధమైన ప్రశ్న అని గవర్నరు రాష్ట్ర రాజధానిలో గనుక వుండివుంటే ఏమిజరిగేదో తాను చెప్పలేనని అన్నారు.

యు. పి. శాసనసభ తీర్మానంచేసిన లోజున గవర్నరు రాష్ట్ర రాజధానితో లేనిమాట నిజమేనన్నారు.

గవర్నరు సెలవుపీద వున్నదీ లేనిదీ చెప్పడునికి నోటీసు కావాలన్నారు.

ఈ తగాదాను సుప్రీంకోర్టుకు రాష్ట్రపతి నివేదించడంపై గూడా చాలాప్రశ్నలు వచ్చాయి. వాటికి గూడా శ్రీ పాథీ సమాధానం ఇచ్చారు.

యు. పి. ఎన్నవహారంలో ప్రభుత్వానికి అటార్నీ జనరల్ ఏమి సలహా ఇచ్చారు. అటార్నీ జనరలు సుప్రీంకోర్టులో వివారణలో అటార్నీ జనరలు శాసనసభ తరఫున హాజరువుతారా? గవర్నరు తరఫున హాజరవుతారా? మొదలైన ప్రశ్నలు వచ్చాయి.

అప్పుడు శ్రీ పాథీ, న్యాయమంత్రి శ్రీ సీన్‌చో మాట్లాడి, అటార్నీ జనరలు సుప్రీంకోర్టుకు తోడ్పడతారని సమాధానం ఇచ్చారు,

ఈ సందర్భంలో సభాపతి శ్రీ హుకుం సింగ్ కల్పించుకొని రాజ్యాంగానికి సరియైన అర్థం చెప్పడంలో అటార్నీ జనరలు సుప్రీంకోర్టుకు తోడ్పడతారు అని వ్యాఖ్యానించారు.

పార్లమెంటు హక్కులు, అధికారాలు రక్షణలు—వీటిని నిర్వహిస్తూ శాసనంచే సేసంకల్పం ఏమన్నా వున్నదా అని అడగ్గా సుప్రీంకోర్టు ఏమి తెబు

భావితరాల భవిష్యత్ కోసం ఈ తరంవారు భారం భరించాలి

ప్రణాళికల విజయానికి తోడ్పడాలని ప్రజలకు కామరాజు విజ్ఞప్తి

ప్రత్యక్ష నిదర్శనం అని ఉద్ఘాటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7: "భారతదేశములో విభిన్నభాషలు, జాతులు, ప్రాంతాలు వున్నవి. అయినా దేశము మొత్తములో రామాయణం అంటె తెలియనివారు ఒకరూ లేరు. భారతదేశ సమైక్యతాభావానికి ఈ నిదర్శనమొక్కటేచాలు. కాశ్మీరునుండి కన్యాకుమారి వరకు దేశంఅంతా ఒక్కటే. ఎన్ని భాషలు వున్నా, ఎన్ని జాతులువున్నా ప్రజలందరి జీవితవిధానము ఒకటిగానే వున్నది. ఈ చారిత్రిక, భౌగోళిక సత్యాన్నే వాల్మీకి రామాయణము ఋజువు చేస్తున్నది. నేడు ఈ సమైక్యతాభావాన్ని మరింత పెంపొందించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనావుంది," అని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షు శ్రీ కామరాజు గతరాత్రి భద్రాచల పుణ్యక్షేత్రములో జరిగిన ఒక బ్రహ్మాండమైన సభలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

భద్రాచలో దాదాపు రు 3 లక్షల వ్యయంతో సుందరమనోహరముగా నిర్మింపబడిన 'కల్యాణమంటపానికి' ప్రారంభోత్సవము సందర్భములో పరమాత్ముడైన శ్రీ రామచంద్రుని పవిత్రముగా భద్రపరచుకున్న భద్రగిరి ప్రాశస్త్యాన్ని శ్రీ కామరాజు ప్రస్తుతించి సమోచితాలు పలికారు.

'కల్యాణమంటప' ఆ విధ్యుక్తోత్సవ సందర్భములో ఈ సభ ఏర్పాటుచేయబడింది, మంటపానికి ఎదురుగా ప్రత్యేకముగా వేదిక నిర్మించారు. పుత్రవానికి ఒక్క భద్రాద్రివానులేగాక ప్రక్కగ్రామాలనుండి గూడా ప్రజలు, భక్తులు తండోపతండాలుగా వచ్చారు. జయధ్వానాలమధ్య ఆంధ్రప్రదేశ్ శాసనసభా కాంగ్రెసు పక్షనాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి కల్యాణమంటపాన్ని ఆవిష్కరించారు.

భద్రాచల ఆలయప్రాంగణములో శ్రీ కామరాజుకు ధర్మాదాయశాఖమంత్రి శ్రీమతి సదాలక్ష్మి, కమువనరు శ్రీ పెద్ది లక్ష్మయ్య,ఇతర దేవస్థానము ఉద్యోగులు స్వాగతము ఇచ్చారు. ఆలయపూజార్లు శ్రీ కామరాజు, ఇతరనాయకులకు పూర్ణకుంభముతో స్వాగతమిచ్చి గర్భగుడిలోకి కొనిపోయారు. సాంప్రదాయనిష్ఠంగా వస్తున్న ఆచారాన్ని అనుసరించి కాంగ్రెసు అధ్యక్షునికి, శ్రీ సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రభృతినాయకులకు మాతృసంస్థలో శిరోధారణగావించారు. శ్రీ కామరాజు ఇతరనాయకులు సీతారాములకు పూజగావించి అర్చనలు జరిపారు. శ్రీ కామరాజు భక్తి ప్రపుల్లహృదయుడై స్వామివారికి ఇచ్చిన హారతిని కళ్లకు అద్దుకున్నారు. ప్రసాదాన్ని స్వీకరించారు. ఆపిమ్మట ఆయన ఆకడ్కకు దవ్వనవే వున్న కల్యాణమంటపానికి ఆ విష్కరణ మహోత్సవానికి వచ్చారు.

అదే సందర్భములో శ్రీ కాకరాజు తిరుపతి దేవస్థానము వారు నిర్మించిన సత్రానికి, శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నవరము దేవస్థానము వారి సత్రానికి శంకుస్థాపన గావించారు.

పుత్రవసభకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు, భద్రాద్రి దేవాలయం ఉద్ధరణ సంఘం అధ్యక్షులు శ్రీ కల్లూరి చంద్రమౌళి పాయకులకు స్వాగతము పలికారు. దేవస్థానము తరపున కామరాజు, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారలకు సన్మానపత్రాలు సమర్పించబడినవి. భద్రాచలం మండల కాంగ్రెసుపక్షాన శ్రీ కామరాజుకు స్వాగతపత్రము సమర్పించారు.

శ్రీ కామరాజు తమ ప్రసంగములో ఇలా అన్నారు: "ఈ దినము ఎన్నో మంచివిషయాలు జరిగాయి. కల్యాణ మంటపానికి సత్రానికి ప్రారంభోత్సవాలు అయినవి. భద్రాద్రికి లక్షలాది భక్తులు దేశము నలు వైపుల నుండి శ్రీరామచంద్రుని దర్శనార్థము వస్తూవుంటారు. వారికి సౌకర్యాలు కలిగించవలసిన ఆవశ్యకత ఎంతైనావున్నది. శ్రీరామచంద్రుడు ఇక్కడే గోదావరిదాటి వెళ్లాడని పౌరాణిక గాథ. అందువల్ల ఈ ప్రదేశానికి ఎంతో పవిత్రత వున్నది.

'మనదేశములో ఎన్నో జాతులవారు. భాషలవారు వున్నారు. కాని రామాయణం అంటే తెలియనివాడు ఒకడైనా వున్నాడా? ఈ ఉదాహరణ ఒక్కటి చాలు భారతదేశ సమైక్యాన్ని నిరూపించడానికి. వాల్మీకి రామాయణంలో ఇదే భావము స్పష్టముగా వ్యక్తమై వున్నది. మనప్రజలందరియొక్క జీవన విధానము వ్యవసాయ పద్ధతులు, దేశమంతా ఒకేతీరుగావున్నది. ఇదేభావాన్ని గాంధీజీ ప్రబోధించారు. ఈనాడు వారిచే ప్రబోధించిన జాతీయ సమైక్యతాభావము ఎంత హెచ్చుగా వృద్ధి అయితే దేశానికి అంత క్షేమం. అప్పుడు మనం చైనా బెదిరింపులకుగాని, పాకిస్తాన్ బెదిరింపులకుగాని భయపడవలసిన అగత్యము వుండదు. దీనికి మన మంతా కృషిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

కాంగ్రెసు అధ్యక్షులు సుప్రభుత్వముయొక్క ఆశయము, ఆదర్శము అందరికీ అందజేయడానికి, పట్టణ, పల్లె ప్రజలు పరిశ్రమించడమేనని సమాజ వ్యవస్థాపక సంస్థగా కాంగ్రెసు ప్రధాన పాత్ర నిర్వహించుకుంటు కొని పనిచేస్తున్నదన్నారు. అందులో నేడు భారతదేశము సామ్యవాద సమాజస్థాపనను ఆశ్యంగా తీసుకోవడము జరిగిందన్నారు. పేదతనము పోగొట్టడానికి ప్రణాళికలు అమలుజరుగుతున్నాయని, ఈ పథకాలు రేపటియే ప్రజలలో నిరాశ, నిస్పృహలు కలుగుతాయని అనుకున్నవారు హెచ్చు అంగారు."

శ్రీ కామరాజు తమ ప్రసంగములో ఇంకా ఇలా అన్నారు:— "ప్రణాళిక పథకాల అమలు వల్ల ఆదాయం పెరుగుతుందనేవి నిర్దిష్ట సంవత్సరాల బానిసత్వము పలికింగా దేశంలో దారిద్ర్యం జీర్ణించుకొనిపోయిందనీ, దీనిని తొలగించటానికే ఇప్పుడు ప్రణాళికలు అమలు జరుగుతున్నాయనీ వివరించారు. ప్రణాళికల వల్ల దేశ సౌభాగ్యము పెంపొందుతుందనీ, 40 కోట్ల ప్రజలకు కనీస సదుపాయాలు కల్పించడమే వీటి లక్ష్యమనీ ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజు అన్నట్లు ఈ మహాయజ్ఞంలో ప్రజలందరు భాగస్వాములుగావాలని ఆయన ఉద్బోధించారు.

ముఖ్యమంత్రి ప్రసంగానంతరం శాసనసభా కాంగ్రెసుపక్ష నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రసంగించారు. వారు తమ ఉపన్యాసములో కల్యాణ మంటపానికి ఆవిష్కరణ జరపడం తమ భాగ్యముగా భావిస్తున్నామని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇలా అన్నారు: "నేడు తిరుపతిదేవుడి ఆదాయం పెరిగినమాట వాస్తవముకాని ఇది దేనికి నిదర్శనం అని మనం కొంచెము ఆలోచించాలి. ఇది—ఈ ఆదాయం పెరగడమనేది—భక్తికి, మంచితనానికి నిదర్శనమా? నేను 40 ఏళ్ళనాడు మొదటిసారిగా తిరుపతి వెళ్లాను. అప్పుడు దేవస్థానము మామూలుస్థితిలో వున్నది. ఇప్పుడు ఆదాయం రు 2 కోట్లు అయింది. ఇందుకు కారణము ఏమిటి? భక్తి ప్రపత్తులు పెరగడంవల్లనా? లేక రవాణారీ సౌకర్యాలు పెరగడము వల్లనా? ఈ ఆదాయం ఇంతగా పెరిగింది. ఈ ఆదాయం ఇల్లా పెరగడము మా మూడు పూటలా నాకు కొంచెము భయమేస్తున్నది. మీకు తెలుసు. ఆ మధ్యఒక ఆజ్ఞాతవ్యక్తి రు 97 వేల రూపాయల కట్టనొకటి తిరుపతి వెంకటేశ్వరస్వామి హుండీలో వేశాడు. ఇది ఏమి డబ్బు. అనార్జితవిత్తముకాదా ఇది? దుర్మార్గ కార్యాలు చేసి అందుకుగాను దేవుడిని ప్రార్థించడమా? నాకుతెలుసు దేముడి పేరుతో దుర్మార్గమైన కార్యాలు కొరుకుంటున్నారనీ, దేవునిపేరుతో అన్యాయాలు జరుగుతున్నవనీ అంటున్నారు. పరమపవిత్రమైన తిరుపతి కొండలపై సారాయి, బిర్యానీ, ఇంకా చెప్పరాని విషయాలు కూడా వున్నాయి. లభిస్తున్నాయంటే ఎంత సిగ్గుచేటు? ఆ దాయం పెరుగుదల తోపాటు ఆలయ నిబంధనలు, కట్టుబాట్లు సడలి పోతున్నాయేమో అని భయము వేస్తున్నది. కొంతమంది పెద్దమనుష్యులు 'వారాంతపు మకాము' కోసము తిరుపతి వెడుతున్నారట. ఇది వారిభక్తికి నిదర్శనమా? ఇది దారుణమైన విషయం.

"తిరుపతి దేవస్థానము బోర్డుకు అధ్యక్షులుగా ఎవరిని నియమించాలని ఆలోచనవచ్చింది. అందరము శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి పేరే అనుకున్నాము. వారు పెద్దలు దేవునిపట్ల భక్తి విశ్వాసాలు గలవారు. ఈ పదవికి ఆయన నను వప్పించవలసి వచ్చింది, అతికష్టంతో. నేను ఈ ప్రతిపాదన చేసినప్పుడు శ్రీ చంద్రమౌళి 'నేను ఇప్పుడు గుర్తుకు వచ్చానా?' ఎందుకు గుర్తుకువచ్చాను? ఎవరు చెప్పారు. ఈ సలహా? అని మాటిగా ప్రశ్నించారు. దానికి ఏమని జవాబుచెప్పాను. తిరుపతి వెంకటేశ్వరుడు చెప్పారని అన్నాను. వెంటనే ఆయన అంగీకరించారు. శ్రీ చంద్రమౌళి ఆధ్యాత్మ తిరుపతి పుణ్యక్షేత్రము పవిత్ర వాతావరణములో వర్ధిల్లుతుందని ఆశిస్తున్నాను"

ఆ తరువాత శ్రీ సంజీవరెడ్డి తిరుపతి విశ్వవిద్యాలయము స్థాపన, భద్రాచలంవద్ద గోదావరిపై వంతెన నిర్మాణము మొదలగు విషయాలను ప్రస్తావించి తాము వీటిసాధనకు ఎల్లా కృషిచేసినది వివరించారు. భద్రాచలం వంతెన డిపెంబరు నాటికి పూర్తి అవుతుందన్నారు. అప్పుడు భక్తులు ఇంకా అధికముగా వేల సంఖ్యలో వస్తారనీ, దేవుడి ఆదాయం పెరుగుతుందనీ అన్నారు. అయితే మనుష్యులకు వలె దేవుళ్ల నిబంధనలూ ఆదాయాన్నిబట్టి నిర్ణయించడాన్ని ఆయన విమర్శించారు. దేవుడిని, డబ్బులో కొలవడము అవచారమని ఆయన వ్యాఖ్యానించారు.

సభాధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య శ్రీ కామరాజు దేశసేవను, నిరాడంబర తనుత్యాగనిరతిని శ్లాఘిస్తూ ప్రసంగించారు.

శ్రీ సంజీవరెడ్డి కల్యాణ మంటపాన్ని చెక్కిన మనవిలన—ఉభయాశిల్పాచార్యుడు. శ్రీ గణపతికి శాలువ నూతనవస్త్రాలు ఇచ్చి పత్కరించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న ఇతర శిల్పులకు కొందరికి కూడా ఆయన నూతన వస్త్రాలు బహూకరించారు. శ్రీ కామరాజు, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి గార్లకు దేవస్థానము తరపున, ఉద్ధరణ సంఘం తరపున శ్రీ కల్లూరి చంద్రమౌళి స్వామివారి, సీతా అమ్మవారి విగ్రహాలు బహూకరించారు. వీటిని శ్రీ గణపతి శిల్పి తయారు చేశాడు.

రాత్రి పొద్దుపోయినా, వేలాది ప్రజలు ప్రశాంతముగా కూర్చొని వుత్సవాన్ని భక్తి శ్రద్ధలతో తిలకించారు.

బక్షి-సాదిక్ వర్గాల విభేదాలు: రాష్ట్రమంతటా పోటీ సంఘాలు:

షేక్ అబ్దుల్లా మద్దతుకై తాపత్రయం

శ్రీనగరు, ఏప్రిల్ 8:

జాతీయ మహాసభలో బక్షీగులాం మహమద్ వర్గానికీ, ముఖ్యమంత్రిగావున్న సాదిక్ వర్గానికీ విభేదాలు తీవ్రమయినవి. సర్దుబాటయ్యే సూచనలు కనుపించడంలేదు. పైకి చెప్పకపోయినా వేర్వేరుపార్టీ కార్యాలయాలను నడుపుతున్నారు. బక్షీవర్గం కార్యస్థానం మామూలుగా హోటల్ రోడ్డులోనే వున్నది. సాదిక్ వర్గం కార్యస్థానం 'లాల్‌రుక్ హోటల్'లో ఏర్పాటుచేశారు.

పోటీ కార్మిక సంఘాలు కూడా బయలుదేరాయి. అన్ని ఫ్యాక్టరీలలోను, కార్మిక సంఘాలలోను, బస్సు—టాంగా డ్రయివర్ల సంఘాలలోను, మున్సిపల్ కార్యాలయాలలోను, ఇటీవల జరిగిన ఎన్నికలలో రెండు ముఠాలు లేవాయి. బక్షీ వర్గానికి సంబంధించిన సంస్థ వ్యవహారమంతా మీర్ లాస్తాన్‌కు వప్పగించబడింది. బక్షీ తరపున మాజీ ముఖ్యమంత్రి షంసుద్దీన్ జోరుగా పనిచేస్తున్నారు. ఈ ఇద్దరికీ కార్యదర్శి ఎన్నికలో మంచి పోటీ ఉండగలదనుకుంటున్నారు.

రెండు పోటీ యువజన సంఘాలు తలెత్తాయి. యువజన మహాసభ బక్షీకి అనుకూలం. పోతే యువజన సంఘటన సాదిక్‌కు అండగా ఉంటుంది. శ్రీ సాదిక్ ఏప్రిల్ 4 న ఇక్కడకు వచ్చినప్పుడు స్వాగత మివ్వడానికి ఏర్పాటయిన సంఘంలో బక్షీ వర్గం వారె రెవరినీ తీసుకోలేదు. పైగా ఆయన అనుచరులలో ఎవరూ మంత్రివర్గంలో చేరే అవకాశం లేదని భావించబడుతున్నది. సాదిక్ మంత్రివర్గం పక్షపాత ధోరణి ప్రదర్శించి, వ్యతిరేకులను హింసిస్తోందని బక్షీ వర్గం భావం.

వీరందరి సంగతి ఎలా ఉన్నా షేక్ అబ్దుల్లా మాత్రం ఒక అగ్నిపర్వతంగానే ఉన్నాడు. దాని ప్రేలుడుపై రాష్ట్రీయ భవిష్యం నిర్ణయమవుతుంది. బక్షీ, సాదిక్ ఇరువురూ అబ్దుల్లాను మంచి చేసుకోవాలనే చూస్తున్నారు. 30 మంది బక్షీ అనుకూల శాసన సభ్యులు అబ్దుల్లా విడుదల కోరారు. మొహియుద్దీన్ కర్రా వంటి నాయకుల ద్వారా సాదిక్ వర్గం కూడా ప్రయత్నాలు చేస్తున్నది.

కర్రా ఈమధ్యనే ప్లెబిసైట్ వాదన జోరు తగ్గించాడు. సాదిక్‌కున్నహితమయ్యాడు అబ్దుల్లా ఆశీర్వాదం పొందాలన్న ధోరణిలో ఉన్నాడు.బక్షీకూడా అబ్దుల్లాతోరాయబారాలు సాగించాడు. ఆయనకు కాశ్మీరులో కేంద్రం తీసుకున్న చర్య నచ్చలేదు. శ్రీ త్యాగి ద్వారా ఈ అభిప్రాయాన్ని శ్రీ నెహ్రూకు తెలియజేశాడు. అయితే అన్న మాటనుంచి తప్పిపోయేవాడు కాడు. ఇప్పటికీ తాను భారతీయుడ్నని భావిస్తున్నాడు. అయితే కాశ్మీరులో సంభవించిన పరిణామాలు తీరు ఆయనకు బాధ కలిగించింది. కనుక పరిస్థితులకు తగ్గట్టు చేయగలడు. అబ్దుల్లా తరువాత రాష్ట్రంలో రెండవ శక్తి ఈయనే నని చెప్పవచ్చు.

సాదిక్ ఈ ఇద్దరిలో ఎవరిమీదనో ఒకరి మీద ఆధారపడాలి. ప్రజలకు స్వయం నిర్ణయ హక్కులను ఇప్పించడంలో అబ్దుల్లా కృతకృత్యుడు కాలేదని, అవిధంగా ప్రజలలో అయనపట్ల క్రమంగా విరక్తి కలుగుతుందని సాదిక్ భావం.

అనుకు సాదిక్ ఇదివరకే షేక్ అబ్దుల్లాతో ఏదో రాజీ చేసుకున్నాడని కొందరి నమ్మకం. బహుశః భారత ప్రభుత్వానికి కూడా ఈ సంగతి తెలియకపోవచ్చు.

బక్షీ మహమ్మద్‌కు నుక్లీ కాస్త, విలువ, హోదా, గౌరవం అన్నీ ఇచ్చి నూదాలని భారతప్రభుత్వ అభిప్రాయమని చెపుతున్నారు. బక్షీని దింపడంలో భారతప్రభుత్వం విజయం గాంచి ఉన్నది. ఇప్పుడు నుక్లీ ఆయనను నమ్మక తప్పదంలేదు.

ఈ నెలాఖరునాటికి షేక్ అబ్దుల్లా పైఖరి స్పష్టం కాగలదు.

మత సామరస్యము: శరణార్థుల సమస్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: భారత పాకిస్తాన్ హోంమంత్రుల సమావేశం ఏర్పాటుచేసిన రెండు ఉపసంఘాలు నేటి ఉదయం మూడు గంటలపాటు సమావేశమైనాయి.

మత సామరస్య సాధనమగురించి, అల్పసంఖ్యాకులో భద్రత, విశ్వాసము కుదిరేట్లు చేయడంగురించి ఒక సంఘం చర్చించింది.

రెండవసంఘం శరణార్థుల సమస్యను గురించి, అక్రమవసదార్ల వ్యవహారాన్నిగురించి చర్చించింది.

సమీక్కృత సాంఘిక భద్రతా పథకం

శ్రీ సంజీవయ్య వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఉద్యోగుల ఆరోగ్య బీమాపథకాన్ని ప్రావిడెంటుఫండును కలిపి, ఒక సమీకృత సాంఘిక భద్రతా పథకాన్ని రూపొందించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు, కేంద్ర కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య వెల్లడించారు.

ప్రభుత్వ ఉద్యోగారోగ్య బీమాపథకాన్ని నిర్వహించే ప్రాంతీయ డైరెక్టర్ల ద్వితీయ వార్షిక సమావేశాన్ని ఇవాళ శ్రీ సంజీవయ్య ప్రారంభిస్తూ ఒకేరీ పథకంకింద ప్రభుత్వకార్మికులకు సాంఘికభద్రతసమకూర్చాలనేసమీక్కృతపథకానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ప్రకటించారు. కార్మికమంత్రి శాఖలో, వివిధరకాల సాంఘిక భద్రతా పథకాలను సమన్వయంచేసేందుకు ఇదివరకే ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని నిశ్చయించబడిందని ఆయన వెల్లడించారు.

విజయవాడ-తిరుపతి బస్సు బోల్తా

5 గురికి గాయాలు

నెల్లూరు, ఏప్రిల్, 8: విజయవాడనుండి తిరుపతివెళ్లే తిరుపతి దేవస్థానం బస్సు నిన్న సాయంత్రం ఇక్కడికి 6 మైళ్లలో చెముడుగుంటవద్ద బోల్తా కొట్టింది. ఒక స్త్రీ, నలుగురు పురుషులు స్వల్పంగా గాయపడ్డారు. వారిని నెల్లూరుఆస్పత్రిలోచేర్చారు.

ఎదురుగుండావచ్చే సైకిలును తప్పించుకోబోగా బస్సు ఈ ప్రమాదానికి గురియైనట్లు తెలుస్తోంది. (స్వ. వి.)

నాగస్వర విద్వాంసుని మృతి

మద్రాసు, ఏప్రిల్ 8: కారుకురుచ్చి అరుణాచలం—ప్రఖ్యాత నాగస్వరవిద్వాంసుడు—గతరాత్రి 8-15 కు తిరువన్నేళిలోని గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆస్పత్రిలో మరణించారు. ఈయనవయస్సు 43 సంవత్సరాలు.

రాజమండ్రి మంచినీటి సరఫరా పథకం

అమలుకు జీవితభీమాసంస్థ ఋణం: ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, ఏప్రిల్ 8: రాజమండ్రిలో నీటిసరఫరా పథకం అమలుకుగాను జీవిత భీమా కంపెనీ ఋణం అందుతుంది. ఆ సంస్థ అవసరం ఈ ఏడాది కొంతవరకు తీర్చబడవచ్చు. అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గతరాత్రి ఇక్కడ బహిరంగసభలో చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం ఇక్కడకు రాగానే, వారికి ఘన స్వాగతం ఇవ్వబడినది. స్వాగత తోరణాలతో చక్కగ అలంకరించిన ప్రధాన వీధులగుండా ముఖ్యమంత్రిని పూరేగింపుగా తీసుకువెళ్లారు. ప్రతి నూరు గజాల దూరానికి ఒక్కొక్కటి చొప్పున ముఖ్యమంత్రికి పూలమాలలు వేశారు. శ్రీ పోతుల వీరభద్రరావు(ఎం. ఎల్. ఏ), పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నలుమూరి పోతరాజుగార్లు నాయకత్వాన ఈ పూరేగింపు వైభవంగా జరిగినది. శ్రీయుతులు డా. నరసింహారావు, రెమెళ్ల తిరుపతిరావు, సుబ్బరాజు (ప్రధాన సచేతక్), పల్లా వెంకటరావు, కాండ్రు వీరన్న, నైనాల గణ్ణరావు ప్రభృతులు పూరేగింపులో పాల్గొన్నారు.

బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి 16 సంస్థల ప్రతినిధులు పూలమాలలు వేశారు. సుమారు 10 వేల మంది స్త్రీపురుషులు సభకు హాజరయ్యారు.

శ్రీ నలుమూరి పోతరాజు ముఖ్యమంత్రికి స్వాగతం చెబుతూ, రాజమండ్రి పట్టణానికి నీటి సరఫరాభివృద్ధి పథకాన్ని అవసరంగా అమలు జరిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ప్రజల మద్దతు లేక ఆదనపు భూమి ఇస్తు వ్యతిరేక సత్యాగ్రహము అంతరిస్తున్నది. ఈ సత్యాగ్రహాన్ని బలపరచనందుకు ప్రజలకు, పత్రికలకు నా కృతజ్ఞతాభినందనలు."

అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఏప్రిల్ 19 న ఇక్కడ జరగనున్న అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య 4 వ వార్షిక సమావేశాన్ని కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రారంభిస్తారు.

ఇంగ్లీషుకు అనుకూల ప్రచారం చేస్తున్నట్లు చాగ్లాపై ఆరోపణ

విద్యామంత్రి ఖండన: అంతర విశ్వవిద్యాలయ మండలి సిఫార్సులపై వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఇంగ్లీషుకు అనుకూలంగా నిరంతర ప్రచారాన్ని పట్టుదలతో విద్యామంత్రి శ్రీ చాగ్లా కొనసాగిస్తున్నట్లు లోక్‌సభలో నేడు ప్రతిపక్షులవారు నేడు ఆయనపై ఒక ఆరోపణ చేశారు. విద్యామంత్రి శ్రీ చాగ్లా ఆ ఆరోపణను ఖండించారు.

అంతర విశ్వవిద్యాలయ మండలి సిఫార్సులపై ఒక అనుబంధపు ప్రశ్న చేస్తూ, శ్రీ హేంబారువా "ఇంగ్లీషు స్థానే హిందీ రావాలని పార్లమెంటు తీర్మానించి వున్నా ఇంగ్లీషుకు అనుకూలంగా విద్యామంత్రి నిరంతర ప్రచారం కొనసాగిస్తున్నారా? లేదా?" అని అడిగారు.

అందుకు విద్యామంత్రి ఇట్లా సమాధానం ఇచ్చారు: "అయ్యా! లేదు. నేను హిందీకి, ఇంగ్లీషుకు—రెంటికీ—అనుకూలంగా ప్రచారము చేస్తున్నాను. హిందీ విద్య బోధనలో నేను, హిందీ భాష పరిజ్ఞానం విషయంలో సమాధానాలు పెరగాలని గూడా చెబుతున్నాను."

అంతకుముందు కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తూ అంతర విశ్వవిద్యాలయ మండలి సిఫార్సులను అమలుపరచవలసిన బాధ్యత విశ్వవిద్యాలయాలదని, అందులో కొన్ని మాత్రమే ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సిఫార్సులు ఉన్నాయని విద్యామంత్రి చాగ్లా చెప్పారు. ఈ సిఫార్సులను ఆయా శాఖలు ఎంతవరకు అమలుపరిచాయో, దానిని గూర్చి ఇప్పుడు సమాచారం సేకరించబడుతుందని గూడా ఆయన తెలియజేశారు. త్వరలోనే ఆ సమాచారాన్ని సభవారికి సమర్పించగలమని అన్నారు.

1962 లో జరిగిన విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల సమావేశము, జాతీయ సమైక్యతా మండలి చేసిన సిఫార్సుల వంటి సిఫార్సులకే ఈ మండలి గూడా చేసింది అంటూ ఆ సిఫార్సులలో ముఖ్యమైన వాటిని ఆయన పేర్కొన్నారు.అవి— (1) ఇంగ్లీషుస్థానే ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టడం తాపీగా, నెమ్మదిగా జరగాలి. (2) ఇంగ్లీషును బోధన ఆవశ్యకత— ఇంగ్లీషు ఎప్పుడు అంతర్జాతీయ భాషగా ఉంటుంది.

అంతేగాక ఇంగ్లీషు, హిందీ భాషల బోధనలో ప్రమాణాలను అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకతను గూర్చి గూడా ఈ మండలివారు నొక్కి వక్కాణించారు.

విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు, లేక హిందీ భాషల ఉపయోగంపై ఎటువంటి ప్రతిబంధకము ఉండరాదని గూడా ఆ మండలివారు చెప్పారు.



గణేష్ డిలైట్ పంకాలు

సుక్కీలి అధికంగా కోరబడుచు, ఇండియాలో 3800 సైగల డీలర్లచే అమ్మబడుచున్నవి

ది గణేష్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లి॥ 64-65, నజఫ్‌ఖాన్ రోడ్, న్యూఢిల్లీ—15

డీలర్‌షిప్‌లకు వ్రాయండి: ది గణేష్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లి॥, 2, తంబు చెట్టి వీధి, మద్రాసు—1 (ఫోన్: 21680) * తెలంగాణాకు ఏజెంట్లు: మధుర పౌత్ ఇండియా కార్పొరేషన్ (ప్రై. లి॥, 6-ఏ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. * కృష్ణాజిల్లాకు ఏజెంట్లు: సన్‌రైస్ ఎలెక్ట్రికల్స్, కాన్వెంట్ వీధి, విజయవాడ. * కేరళకు సోల్ ఏజెంట్లు: పి. కేశవన్ & కో., టి.డి. రోడ్, ఎర్నాకులం (ఫోన్: 425) * మైసూరు స్టేటుకు సోల్ ఏజెంట్లు: ది ఆశోకా ఎలెక్ట్రికల్ & ఇంజనీరింగ్ కంపెనీ, 6, బ్రిగేడ్ రోడ్, బెంగుళూరు-1 (ఫోన్: 4200)

JWT-GF3055

కృష్ణా

మిఠాయిలు ఇచ్చి పిల్లలను సంతోషపెట్టండి

పరిశుభ్రమైన చెరుకు గానుగ ఆడిన చక్కెరతో పరిపూర్ణమైన ఆరోగ్యసూత్రాల ననుసరించి తయారుచేయబడిన కృష్ణా మిఠాయిలు.

పిల్లలు గంతేస్తారు; పెద్దలు ఆదరిస్తారు!!

ఉత్పత్తిదారులు:

ది కె. సి. పి. లిమిటెడ్

ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్

23 ఇ

కాశ్మీరుకు రాల్ప్ బంచ్ ఈ నెల మధ్యలో రాక

సమితి శాంతి కార్యకలాపాల పరిశీలన

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 8: ఐక్యరాజ్యసమితి ప్రత్యేక రాజకీయ వ్యవహారాల సహాయ కార్యదర్శి రాల్ప్ బంచ్ కాశ్మీరులో సమితి శాంతిసాధక కార్యకలాపాలను ఈనెల మధ్యలో పరిశీలించగలరని నేడు అధికార ప్రకటన వెలువడింది.

శ్రీ బంచ్ ఈ రాత్రి బయలుదేరి గాజా, సైప్రస్‌లలో సమితి కార్యకలాపాలను గమనిస్తారు. 14 వ తేదీన రావల్పిండి చేరుకుంటారు. లాహోరు మీదుగా న్యూఢిల్లీకి మరునాడు వస్తారు. అక్కడ నుంచి 17 న జమ్ము వెడతారు. మర్నాడు శ్రీనగరు సందర్శిస్తారు. 20 న శ్రీనగరు నుంచి బయలుదేరి పూంచ—దోయల్ మీదుగా యుద్ధ విరమణ శ్రేణిని దాటి పాకిస్తాన్‌లో ప్రవేశిస్తారు. కరాచీ నుంచి లండన్‌కు తమ తిరుగు ప్రయాణంలో బయలుదేరుతారు.

సమితి కార్యదర్శి తరపున రోజువారీ సమితి శాంతి పర్యవేక్షక, శాంతిసేన, కార్యకలాపాల పరిశీలన సంబంధంలోనే శ్రీ బంచ్ ఈ కార్యక్రమం చేసుకున్నారని ప్రకటనలో పేర్కొన్నారు. అయా స్థానాలలో ఉన్న సమితి బృందాల సమస్యలను, అవసరాలను గురించి కార్యదర్శికి నివేదించడం శ్రీ బంచ్ విధులలో ఒకటి. ప్రధాన కార్యస్థానం నుంచి మరింత సహాయ సహకారాలు అందవలసిన ఆవశ్యకతను ఈయన వివరిస్తారు.

కాశ్మీరుకు వెళ్లేముందు శ్రీ బంచ్ రావల్పిండి, న్యూఢిల్లీలలో ఒకరోజు గడిపి కాశ్మీరులో సమితికి సంబంధించిన వ్యవహారాల గురించి ఉభయ దేశాల ప్రభుత్వాలతో సంప్రతిస్తారు.

కాశ్మీరులో శాంతి స్థాపనకు సంబంధించిన సాంకేతిక విషయాలు గురించి మాత్రమే అవగాహన చేసుకోవడానికి శ్రీ బంచ్ కాశ్మీరు వస్తున్నారని తెలిసింది. భారత—పాకిస్తాన్ల సమస్యల రాజకీయ స్వభావంతో ఆయనకు ఎట్టి సమేయమూ లేదు.

ఇటీవల పాకిస్తాన్ చెక్కుచారిన్ యుద్ధ నిరమణ నుల్లంఘించింది. దానిపై భారత్ సమితి బృందం చాలా నిదానంగా వ్యవహరిస్తోందని, త్వరగా తనిఖీచేసి నివేదిక ఇవ్వడంలేదని ఫిర్యాదు చేసింది. కొన్ని సందర్భాలలో దర్యాప్తుల ఆలస్యంవల్ల సంఘటనలు—అతిక్రమణలకు సంబంధించిన సాక్ష్యాధారాలు కూడా చేయిజారి పోయినవి. సైనిక పరిశీలకులు తమ సంఖ్య పెంచాలని, వీలైనాలు, శకటాలు ఎక్కువగా సమకూర్చాలని కోరారు. కాని పాకిస్తాన్ ఇందుకు స్వస్తి పలించింది.

శ్రీ బంచ్ ఇప్పుడు ఈ సమస్యలన్నీ శ్రద్ధగా గమనిస్తారని భావించబడుతున్న

నేడే చూడండి! శుక్రవారం 10-4-64 మొదలు
మద్రాసు సెలెక్ట్ థియేటర్లో
అంజలీ పిక్చర్స్ వారి - బంగారుబాబు వారి
రుణానుబంధం
నాగేశ్వరరావు, అంజలిదేవి, రేలంగి, గిరిజ, గుమ్మడి, సూర్యకాంతం, రాజనాల, హరినాథ్, సి.ఎస్.ఆర్., పేరేట్ సంగీతం సమకూర్చినవారు
మ॥ 2-15; సా॥ 6-15; రాత్రి 9-45.



దోర్జీ హత్యవెనుక ఘోరమైన కుట్ర

చైనా ప్రేరేపణలతో జరిగిందా? లేక ప్రతీకార సాధనకోసం జరిగిందా?

గాంగ్టాక్, ఏప్రిల్ 8: భూటాన్ ప్రధాని శ్రీ దోర్జీ హత్య వెనుక పెద్దకుట్ర వుండివుంటుందని, ఈ హత్య మూలంగా ఒక్క భూటాన్, సిక్కిం, భారత దేశాలలోనే గాక, హిమాలయపు సరిహద్దులలో వున్న అన్ని ప్రాంతాలలోను తీవ్రమైన ఆందోళనకు కారణం ఏర్పడుతున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ హత్యనుగురించి ఇప్పుడు అనేకమైన ఊహాగానాలు బయలుదేరాయి. ఇది రాజకీయ హత్యా? చైనా కమ్యూనిస్టులకు హత్యలో సంబంధం వున్నదా? లేకపోతే వ్యక్తిగత వైరీకార సాధనకోసం ఈహత్య జరుపబడిందా? మొదలైన విషయాలు ఈ ఊహాగానాలలో ప్రముఖమవుతున్నాయి.

ఇంతవరకు దోర్జీ హంత పట్టుబడలేదు. అపరాధపరిశోధక శాఖకు చెందిన పెద్దఉద్యోగులు హంతకుణ్ణి పట్టుకోడానికి ప్రయత్నాలుచేస్తున్నారు.

శ్రీ దోర్జీ "భూటాన్ ఉక్కుమనిషి" అన్నపేరువుంది. అసలు ఆయనపేరులో అంతకన్నా ఎక్కువ అర్థంవుంది. దోర్జీ అంటే "పిడుగు" అని, "వజ్రాయుధం" అని అర్థాలు వున్నాయి. ఆయన చాలా సమర్థుడు. మంచి తెలివితేటలు కలవాడు. రాజకీయపు మంతనాలలో అత్యంతమైన చాకచక్యం చూపించేవాడు.

భూటాన్‌కు నిజమైన పౌరుడు ఆయనే. పనులు చేయించుకొనడం ఎట్లాగో ఆయనకు తెలిసినట్లు ఇంకొకరికి తెలియదు.

1959 లో టిబెట్టును చైనా ఆక్రమించుకున్న తర్వాత శ్రీదోర్జీ ప్రాముఖ్యం లోకి వచ్చారు. 1949 లో భారతదేశం, భూటాన్‌లు ఒకసంధిని చేసుకున్న ఈ రెండు దేశాలమధ్య సంబంధాలు నామమాత్రంలోగానే వుండిపోయింది. ఈ ఒప్పందం ప్రకారం భూటాన్ విదేశాంగ వ్యవహారాలు భారతదేశం పరం అయినాయి. కమ్యూనిస్టులు టిబెట్టును ఆక్రమించుకున్నప్పుడు, టిబెట్టులో వున్న భూటాన్ తాలూకు 8 గ్రామాలను గూడా ఆక్రమించుకున్నారు. అప్పుడు భూటాన్ దేశపు సమైయాని అర్థించింది.

ఆ తర్వాత భూటాన్‌కు కమ్యూనిస్టు ప్రమాదం అధికమై పోయింది. అప్పుడు భారత దేశాన్ని భూటాన్ తన రక్షణబాధ్యతనుగూడా స్వీకరించ వలసిందని కోరింది.

అప్పటినుంచి చైనావారు భూటాన్‌తో ముఖాముఖి సమాలోచనలకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. భూటాన్‌లో ఇప్పుడు రాజకీయపక్షం అంటూ ఏదీలేదు. 1953 లో కర్మసంస్థ ఉద్యమం ఒకటి లేవదీసింది. దానిని నిర్దాక్షిణ్యంగా అణచివేయడం జరిగింది. ఆ సందర్భంలో అరెస్టు చేయబడిన ఇంకా కొందరు జైళ్లలోనే వున్నారు.

భూటాన్‌కు చెందిన కొంతమంది విప్లవ భావాలుకల కుర్రవేధావులు టిబెట్టుకు పారిపోయి అక్కడ చైనావారితో కలిసి పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది.

భూటాన్‌లోగూడా అధికారంకోసం తగాదాలు సాగుతున్నట్లు తెలుస్తున్నది.

ఇప్పుడు జరిగిన ఈ దోర్జీ హత్య ఎందుకు జరిగిందో ఇంకా తేలకపోయినా; ఇది ఒక్కవ్యక్తి జరిపిన అఘాయిత్యం మాత్రంకాదని ఇన్నికారణాల మూలంగా విదితం అవుతున్నది.

భూటాన్‌లో తిరుగులేని ప్రభుశక్తిగల ఈ మహావ్యక్తిని హత్యచేయడానికి పెద్దకుట్ర జరిగివుంటుందని చాలామంది భావిస్తున్నారు.

శ్రీ దోర్జీ భారతదేశానికి కావలసిన మిత్రుడు. చైనా బెదిరింపులకుగూడా లొంగక ఆయన ఈ స్నేహాన్ని పోషించుకుంటూ వచ్చారు.

[నాఫెన్]

తెలంగాణాలో అశాస్త్రీయంగా భూముల బదిలీలు

చెల్లేటుచేసే చట్టంక్రింద నిబంధనల ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 8: తెలంగాణా ప్రాంతములో అశాస్త్రీయంగా జరిగిన భూమిమార్పులను చెల్లేటుచేసే ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) కౌలుదారీ: వ్యవసాయ భూముల సవరణ చట్టముక్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిబంధనలను జారీ చేశారు.

సవరణచట్టము రాష్ట్రపతి అనుమతి పొందినట్లు, ఆ చట్టముక్రింద చేసినట్టి నిబంధనలు గెజెట్‌లో ప్రచురిస్తున్నట్లు రెవిన్యూ మంత్రి శ్రీనూకలరామచంద్రారెడ్డి చెప్పారు.

దరఖాస్తులు దాఖలు చేసుకొనుటకు గల నిబంధనలక్రింద గెజెట్‌లో ప్రకటించబడిన తరువాత సంవత్సరమువరకు వ్యవధి ఇవ్వబడింది.

"అసలు చట్టము సవరించి తెలంగాణాలో వ్యవసాయభూముల విషయ, జరిపినట్టు ముందుగా తెలిపారు. అనుమతిని పొందకుండా ఎవరైనా 1:50 జూన్ 10 నుండి 1963 ఫిబ్రవరి 21 వరకు అశాస్త్రీయంగా చేసినట్టి మార్పులు జరిగాయి. వానిని చెల్లేటట్టు చేసే నిమిత్తమే ఈ శాసనం చేయబడింది. చట్టంలోని 47 వ సెక్షన్‌కు సవరణగా తెలంగాణా ప్రాంతంలో భూములను కొనుగోలు చేసినవారు నిర్ణీత గడువులోపల ఇవ్వడం తప్పనిసరి దరఖాస్తు చేసుకోవచ్చును. ఈ దరఖాస్తులు పరిశీలించి, స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేసి ఈ మార్పులను క్రమబద్ధీకరించేందుకు ఉత్తర్వులు ఇస్తారు" అని రెవిన్యూమంత్రి వివరించారు.

హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలు

ప్రతిపక్షాల సన్నాహాలు

హైదరాబాద్, ఏప్రిల్ 7: హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు రెండు నెలలో జరిగేనందున జనసంఘం, స్వతంత్ర, మజ్లిస్ ఇత్తెహాదుల్-ముస్లిమీన్‌లతో సహా ప్రతిపక్షాలు ఎన్నికల ఒడంబడికలు కుదుర్చుటకుగాను సమాలోచనలు ప్రారంభించాయి.

కార్పొరేషనుల చట్టము సెక్షన్ 12 (9) క్రింద నియోజకవర్గాలవారి ఓటర్ల జాబితాలను ప్రకటించినందున అర్హతలను, అక్రమాలను తెలుపుకొనుటకుగాను పౌరులు కార్పొరేషన్‌లోని ఎన్నికల విభాగమును సందర్శించడము ప్రారంభమైనది.

కార్పొరేషన్‌కు 94 మంది సభ్యులను ఎన్నుకొనుటకుగాను జూన్ 28 న పోలింగ్ జరుగుతుంది. వీరిలో 24 ద్విసభ్య నియోజకవర్గాలనుండి 12 రిజర్వుస్థానాలుగా నిర్ణయించారు.

మొత్తము నియోజకవర్గాలు 82. వీరిలో 58 హైదరాబాద్ డివిజన్‌లోను 24 సికింద్రాబాద్ డివిజన్‌లోను వున్నాయి. రిజర్వు స్థానాలు 12 లో 8 హైదరాబాద్‌లో 4 సికింద్రాబాద్‌లో వున్నాయి. హైదరాబాద్‌లో 4,25,209 మంది సికింద్రాబాద్‌లో 83,159 మంది ఓటర్లు వున్నారు. మొత్తం హైదరాబాద్‌లో 9,30,229, సికింద్రాబాద్‌లో 1,88,000 లు జనాభావుంది.

గత ఎన్నికల అనంతరము స్వల్ప మెజారిటీలోవున్న కాంగ్రెసుబలం దరిమిలా స్వతంత్రులు, మజ్లిస్‌సభ్యులు కొంతమంది చేరడంతో పెరిగింది.

హైదరాబాద్ నగర సోషలిస్టుపార్టీ నేడు సమావేశమై రానున్న ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టాలని నిశ్చయించారు. శ్రీ దేవేంద్రపురి గోస్వామి అధ్యక్షత వహించారు. సోషలిస్టుపార్టీ కార్యక్రమమును విధానాలను ఆమోదించే ఇండిపెండెంటు అభ్యర్థులను బలపరచాలనికూడా నిశ్చయించారు.

శ్రీయుతులు బద్రీవిశాల్‌పిట్టీ, శ్రీమతి నరోజినీ నాయిడు, శ్రీ సీతల్‌సింగ్, శ్రీ మజహరుద్దీన్ శ్రీ అక్బరుద్దీన్‌లతో ఎన్నికలకు ఏర్పాట్లు చేయుటకు ఒక ఎన్నికల సంఘాన్ని ఏర్పాటుచేశారు.

"డాంగే లేఖలు నూటికి నూరుపాళ్లు సిసలైనవే"

పైళ్ళ పరిశీలనానంతరం, వామవర్గ నాయకుడు శ్రీ సుందరయ్య ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే 40 సంవత్సరాలక్రిందట వ్రాసినట్లు, చెప్పబడుతున్న లేఖల్లోని అసలురహస్యం, పార్టీలోని 'వామ'వర్గప్రముఖులు ఎనిమిదిమంది, యీ వ్యవహారానికి సంబంధించిన పత్రాలను నిన్న ఒక గంటసేపు పరిశీలించి, అవి నూటికి నూరుపంతులు సిసలైనవని వ్యక్తంచేయటంతో మరింత క్లిష్టంగా పరిణమించింది.

ఈ పత్రాలను పరిశీలించిన 'వామ' వర్గం ప్రముఖులలో ఒకరైన శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య విలేఖరులతో మాట్లాడుతూ "శ్రీడాంగే స్వదస్తూరితో ఉన్న ఈ లేఖల యథార్థాన్ని గురించి నా కిప్పుడు రెట్టింపు నమ్మకం ఏర్పడ్డది" అన్నారు.

తాను, తన మిత్రులు, ఈ ఫైళ్లను అతి సూక్ష్మంగా పరిశీలించామనీ, వాటిలో ఉద్యోగులు వ్రాసిన నోట్సులు—మార్జినల్ నోట్సు—ఆఫీసు ముద్రలు—సీళ్లు— ఇంకా ఈ మొదలైన వివిధ విషయాలను జాగ్రత్తగా అనిశీలించామనీ శ్రీ సుందరయ్య చెప్పారు. అసలు లేఖల్లోని పాటాన్ని కొంతకాలంగా ప్రచారంలో ఉన్న నకళ్లతో పోల్చి గూడా చూశామన్నారు.

"ఈ లేఖలు నూటికి నూరుపాళ్లు సిసలైనవని మా అందరికీ ఇప్పుడు సంతృప్తి కలిగింది" అని శ్రీ సుందరయ్య చెప్పారు.

శ్రీ సుందరయ్యతోపాటు ఈ లేఖలను పరిశీలించినవారు: పార్టీ వ్యవస్థాపకులలో ఒకరైన శ్రీ ముజఫర్ అహ్మద్, శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ జగ్‌జిత్‌సింగ్‌లయార్‌పురీ, శ్రీ హరికృష్ణ కోనార్, శ్రీ శివకుమార్ మిశ్రా, శ్రీ ఎల్. కె. వోక్, శ్రీ ఎస్. ప్రసాదరావు.

శ్రీ సుందరయ్య, ఇతరులు విలేఖరులతో ప్రసంగించేటప్పుడు వీరంతా హాజరుగా ఉండి తాము వ్రాసుకున్న నోటరీలతో ఆయనకు సుధ్య మధ్య సాయం చేశారు.

శ్రీ గోపాలన్, శ్రీ అహ్మద్‌లు గూడా మాట్లాడారు.

డాంగే లేఖల యథార్థతనుగురించి దేశంలో రేగిన దుమారం దృష్ట్యా, ప్రభుత్వం ఆయన వైళ్లను ఫోటో కాపీలు తీయించి ప్రకటించాలని శ్రీ సుందరయ్య చెప్పారు.

తానిప్పుడు వాటిని మీముందే స్వయంగా ప్రతి ఒక్కరికీ బోధపడేటట్టు చదివారు. ఈ పత్రాలు జాతీయ పురాతన భాండాగారం వారు గూడా శుద్ధపరుచుకుంటున్నారు.

ఫోటో ప్రతులు కొన్నిటిని ఏయటానికి కాగల ఖర్చులు భరించడానికి తాను తన మిత్రులు సిద్ధాలు సంసిద్ధులనని గూడా ఆయన తెలిపారు. వీటిని ఈ ఫైళ్లను పరిశీలించిన వారిలో శ్రీయుతులు అనంత్ సంబియార్, పార్లమెంటు డి. ఎం. కె. పార్టీ సభ్యుడు శ్రీ కె. మనోహరన్ ఉన్నారు.



విజయకుమారి సౌందర్య రహస్యం
"నాచర్మసౌందర్యం కోసం రోజూ లక్స్ వాడుచున్నాను"
సుందర సినీమాతార విజయకుమారి ఇలా అంటున్నది. నేను రోజూ వాడే సౌందర్య సాధనను మీరు కూడా ఎందుకు వాడి చూడగూడదు? లక్స్ యొక్క సమృద్ధియైన మీగడ వంటి నురగ ఎంతో శుద్ధమైనది. సౌమ్యమైనది... మీ చర్మసౌందర్యానికి చాలా గుణకారి. దాని పరిమళం ఆకర్షణీయం. లక్స్ వల్ల మీ చర్మసౌందర్యం అతిమనోహరం.
LUX TOILET SOAP
లక్స్ టాయ్‌లెట్ సబ్బు సినీమాతారలకు సౌందర్యము నిచ్చే సబ్బు
తెలుపులోను, నాలుగు వానవెల్లి రంగులలోను వున్నది
LTS. 177-140 TL
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి



ఫిలిప్స్
మేజర్
'నోవోసోనిక్' విశిష్ట లక్షణాలు
- రెండు హై-ఎఫిషెన్సీ లౌడ్‌స్పీకర్లు మార్పులేకుండా మంచి వాల్యూము నిస్తాయి
- ఇంటర్ పెలెన్సరని గ్రహణశక్తికి చిల్డన్ ఏరియల్స్
- హై మరియు లో నోటులకు పుష్ బటన్స్
- పికప్ మరియు ఎక్స్‌టెన్షన్ లౌడ్‌స్పీకర్ కనక్షనులు
- పాలిష్డ్‌రిన్ ప్రక్కలు కలిగిన ఆధునిక 'టో-టైడ్' కొయ్య క్యాబినెట్
ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో
PHILIPS
దగ్గర ఫిలిప్స్ డీలరువద్ద చూచి పెట్టించి వినండి.
మోడల్: బి5సిఎ17ఎ (ఎసి మెయిన్సులకు)
4 వేవ్ బాండులు, 6 నోవల్ వాల్వులు.
వెల: రూ. 645/-లు (ఎక్సైజు సుంకంతో సహా) (ఇతర వన్నులు అదనం)
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్
AWT-PHR-1049
స్వచ్ఛమైన శబ్దగ్రహణానికి ఫిలిప్స్ ఆంటెన్నా ఔట్‌డోర్ ఏరియల్
వెల: రూ. 12.95లు (స్థానిక వన్నులు అదనము)

అధికారం పొందిన ఫిలిప్స్ రేడియో వర్తకులు ఆంధ్ర
చంద్రమోహన్ అండ్ కో. ట్రంక్ రోడ్డు, కడప.
సిటీ ఆర్ట్ ఎంటర్ ప్రైజెస్, రేడియో సేల్స్ & సర్వీసు, మదనపల్లి.
సిటీ ఎంపోరియం, రేడియో డీలర్లు, రాష్ట్రపతి రోడ్డు, రణుపు (వ. గో. జిల్లా)
సిటీ ఎంపోరియం, పవర్‌పేట, స్టేషన్ రోడ్డు, నెల్లూరు (ప. గో. జిల్లా)
కె. యస్. కోసిగి అండ్ సన్స్ చౌక్ బజార్, కర్నూలు.
మాడరన్ ఆటో స్టోర్సు, కాన్వెంట్ పీఠి, విజయవాడ.
వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం.
సాయినాథన్ అండ్ కో. ట్రంక్ రోడ్డు, నెల్లూరు.
విజయ అండ్ కో, మెయిన్ రోడ్డు, గుంటూరు.
వాసవి జనరల్ స్టోరు, పోస్టు బాక్సు నెం. 22, తిమ్మంచర్ల (పి. ఒ.) గుంతకల్లు.
నేషనల్ సౌండ్ అండ్ ఎలక్ట్రికల్ పర్చేస్, మెయిన్ రోడ్డు, కాకినాడ.

Printed at the Press leased for Rajeswara Rao Estates (Private) Ltd., by S. Krishna Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad: 42703.